



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

సోమవారం 21 జూలై 2025 | 12 పేజీలు






## స్థానిక సంస్థల ఎన్నికలు ముంచుకొచ్చిన వేళ..

# రిజర్వేషన్లపై ఆశావహుల్లో ఉత్కంఠ

### - గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి నేతల వరకు టెన్షన్

### - రిజర్వేషన్ మార్పులతో గందరగోళం




సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి

స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో సర్పంచ్, వార్డు సభ్యులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలకు పోటీ చేయాలనుకునే ఆశావహుల్లో ఉత్కంఠ నెలకొంది. ఓవైపు కోర్టు తీర్పుతో మూడు నెలలలోగా గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించాల్సిన నేపథ్యంలో అధికారులు ఏర్పాట్లు చేపట్టగా, మరోవైపు రిజర్వేషన్ల ఖరారుపై స్పష్టత లేకపోవడం వల్ల అభ్యర్థుల్లో ఉక్కిరిబిక్కిరి వాతావరణం నెలకొంది.

# వేములవాడను టెంపుల్ సిటీగా తీర్చిదిద్దుతాం

### - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

### - భీమేశ్వర ఆలయంలో రూ3. 44కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



సూర్య వేములవాడ

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన భీమేశ్వర ఆలయంలో 3కోట్ల44 లక్షలతో పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన ఆలయం, కోడెల మొక్కుల నిలయం, అత్యంత విశిష్ఠత కలిగిన దేవాలయం వేములవాడ రాజన్న ఆలయం అని కొనియాడారు. సీఎం రేవంత్ రెడ్డి, 8 మంది మంత్రుల సమక్షంలో రాజన్న ఆలయ అభివృద్ధికి గత ఏడాదిలో భూమి పూజ చేసుకున్నామనీ గుర్తు చేశారు. అనేక రాష్ట్రాల నుండి వచ్చే రాజన్న భక్తులకు మెరుగైన వసతులు కల్పించడానికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. 2023 బడ్జెట్ లో 50 కోట్లు,24-25 బడ్జెట్ లో 100 కోట్లు రాజన్న ఆలయం,పట్టణ అభివృద్ధి కోసం కేటాయించారని తెలిపారు. రానున్న రోజుల్లో వేములవాడ పట్టణాన్ని టెంపుల్ సిటీగా డెవలప్ చేస్తామని స్పష్టం చేశారు.ప్రభుత్వ సూచనలు సలహాలతో ఇప్పటికే వేములవాడ పట్టణంలో రోడ్ వెడల్పు కార్యక్రమం చేపట్టామని, దానికి 47 కొట్లు (మిగతా 2లో)

### ప్రతి మండల కేంద్రంలో

# ప్రతి ఆదివారం అంబేద్కర్‌ను స్మరించుకోవాలి

### - రాజ్యాంగాన్ని మార్చే కుట్రలను అడ్డుకోవాలి

### - మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

సూర్య జగిత్యాల ప్రతినిధి

ప్రతి మండల కేంద్రంలో ప్రతి ఆదివారం అంబేద్కర్ ను స్మరించుకోవాలని,రాజ్యాంగం పరిరక్షణ చేసుకోవాలని రాజ్యాంగన్ని మార్చే కుట్రలను అడ్డుకోవాలని మాజీ మంత్రి, తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘము గౌరవ అధ్యక్షులు కొప్పుల ఈశ్వర్ పిలుపునిచ్చారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో ఆదివారం ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్, హైదరాబాద్ కార్యవర్గసభ్యుడు, డిక్కి జిల్లా కోఆర్డినేటర్ నల్ల శ్యామ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రతి ఆదివారం అంబేద్కర్ స్మరణం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డా. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ (మిగతా 2లో)



## స్థానిక సంస్థల ఎన్నికల ముంచుకొచ్చిన వేళ...

# రిజర్వేషన్లపై ఆశావహుల్లో ఉత్కంఠ

సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా

**- గత ఎన్నికల తాలూకు రిజర్వేషన్ల మార్పులే సమస్యకు మూలం**

2019లో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని పంచాయతీలకు పాలకవర్గాలు ఏర్పడ్డాయి. వీరి పదవీకాలం 2024 ఫిబ్రవరిలో ముగియగా, అప్పటి నుంచి ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతోంది. అప్పట్లో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పంచాయతీరాజ్ చట్టం-2018 ప్రకారం రిజర్వేషన్లు పదేళ్ల పాటు కొనసాగాలని నిబంధన ఉంది. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం చట్టాన్ని సవరించడంతో, కొత్తగా రిజర్వేషన్ల కేటాయింపు అనివార్యమైంది.ఇక, రిజర్వేషన్ల కేటాయింపునకు జనాభా గణాంకాలు, బీసీ కమిషన్ నివేదిక, గెజిట్ ప్రకటన వంటి అంశాలన్నీ అవసరం కావడంతో ప్రక్రియ ఆలస్యం కావడం సహజం. అయితే కోర్టు తీర్పు నేపథ్యంలో ఈ నెలలోనే రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తయ్యే అవకాశాలున్నాయి.

**- ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల బరిలోకి రాజకీయ పార్టీలు**

గ్రామపంచాయతీలతో పాటు, 2019లో జరిగిన ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలతో ఏర్పడిన పాలకవర్గాల పదవీకాలం కూడా ముగిసింది. ఈ క్రమంలో ఎంపీటీసీ స్థాయిలో పునర్విభజన జరిగింది. ఈ నేపథ్యంలో రాజకీయ పార్టీలు ముఖ్యంగా కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ ఇప్పటికే వారి బలం ఉన్న ప్రాంతాల్లో అభ్యర్థుల ఎంపికపై సన్నద్ధమవుతున్నాయి. ఆశావహులు తమ తమ వార్డుల్లో, సర్పంచ్ అభ్యర్థిత్వం కోసం సన్నాహాలు చేస్తుండగా"ఏ వార్డు ఏ కేటగిరీలో రిజర్వ్ అవుతుందో?" అన్న ప్రశ్నతో గందరగోళంలో ఉన్నారు.

**- రాజకీయంగా శక్తి ప్రదర్శనకు ఇదే అవకాశం**

గ్రామ స్థాయిలో పట్టు పెంచుకోవాలనుకునే నేతలు ఇప్పటికే ప్రచారం ప్రారంభించగా, రిజర్వేషన్ అంశం తేలకపోవడంతో తాత్కాలికంగా వెనక్కి తగ్గుతున్నారు. వారి ఆందోళన ఎంచుకున్న వార్డు రిజర్వ్ అయిపోతే? సర్పంచ్ స్థానం మహిళలకు, ఎస్సీ/బీసీకి వెళ్లిపోయితే? అన్నదే ప్రధానంగా ఉంది.కొత్తవారికి అవకాశాలొస్తాయా? లేక రాజకీయంగా పట్టున్నవారే తిరిగి బరిలోకి వస్తారా? అన్న చర్చ కూడా సాగుతోంది. అయితే, కొత్తగా ఎదుగుతున్న యువత మున్సిపాలిటీ స్థాయిలో కనబడే చురుకైన అభ్యర్థులు ఈసారి గ్రామస్థాయిలో పోటీకి రంగం సిద్ధం చేసుకుంటున్నారు.

**- పార్టీల చర్చలు వేగవంతం**

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కాంగ్రెస్ అధికారంలో ఉండటంతో, స్థానిక నాయకత్వానికి అధిష్టానం దృష్టి పెట్టింది. గతంలో నామినేటెడ్ పదవులు రాని కార్యకర్తలు ఈసారి స్థానిక సంస్థల ద్వారా తమ పరిధిని పెంచుకోవాలని భావిస్తున్నారు. ఇక బీఆర్ఎస్ గ్రామస్థాయిలో బలం ఉన్న ప్రాంతాల్లో మళ్లీ పునరుద్ధరణకు కసరత్తు చేస్తోంది. బీజేపీ కూడా ఈసారి సర్పంచ్ స్థాయిలో గెలుపు అవకాశాలపై దృష్టి పెడుతోంది.

**ఆశలు..ఆందోళనలు...ఆత్మవిశ్వాసం**

తొలుత రిజర్వేషన్ల ఖరారుతోనే సమీకరణాలన్నీ మారబోతున్నాయి. పార్టీలు, అభ్యర్థులు అన్నీ ఇదే దిశగా ముందుకు సాగుతున్నాయి. స్థానిక ఎన్నికలు వచ్చే 2-3 నెలల్లో జరిగే అవకాశం ఉన్నందున, రిజర్వేషన్లు ఖరారైన వెంటనే రాజకీయ దుమారం రాజుకునే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది.

# వేములవాడను టెంపుల్ సిటీగా తీర్చిదిద్దుతాం

*(మొదటి పేజీ తరువాయి)*

కేటాయించడం జరిగింద న్నారు. నిర్వాసితులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని,మొదటి దశలో లో 76 కోట్ల తో వేములవాడ రాజన్న ఆలయం అభివృద్ధి చేస్తున్నామని, శృంగేరి పీఠాధిపతుల, పరిరక్షణ కమిటీ వారి సలహాలు,సూచనలు, శాస్త్ర ప్రకారం అభివృద్ధి చేస్తున్నామన్నారు.ఆలయ అభివృద్ధి విస్తరణకు ఇప్పటికే టెండర్లు పూర్తయ్యాయని, ఆలయ విస్తీర్ణ సమయంలో వచ్చే భక్తులకు దర్శనానికి ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా ప్రాచీన ఆలయమైన భీమేశ్వర ఆలయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కూడా అభివృద్ధి చేస్తున్నామని వెల్లడించారు. పురాతన కాలం నుండి రాజన్న ఆలయానికి తోడుగా భీమేశ్వర ఆలయం ఉందని అన్నారు. పురాణాల్లో చూసినట్లయితే శ్రీ రాజరాజేశ్వర స్వామిని ఇంద్రుడు, శ్రీరాముడు, పంచ పాండవులు వచ్చి దర్శనం చేసుకుని భీమేశ్వర ఆలయంలో వారు పూజలు చేసినట్లుగా ఉందని చరిత ఉందని, భీమేశ్వర ఆలయాన్ని కూడా అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నామనీ వ్యాఖ్యాని ంచారు.రాజన్న ఆలయ విస్తరణ జరుగుతున్న సమయంలో భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా భీమేశ్వర ఆలయంలో క్యూలైన్ల నిర్మాణం అభిషేక మండపాలు కళ్యాణ మండపాలు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. 3 కోట్ల 44 లక్షలతో భీమేశ్వర ఆలయంలో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేశాం అని, పనులు నెలరోజుల్లో పూర్తి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేశారని పేర్కొన్నారు. భీమేశ్వర ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుం డా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, భీమేశ్వర స్వామి రాజన్న ఆశీస్సులు తీసుకొని నేడు శంకుస్థాపన చేశామన్నారు. వీలైనంత తొందరగా రాజన్న ఆలయ విస్తరణ చేపట్టి పనులు పూర్తి చేసి రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని అన్నారు. రాజన్న భక్తులు, పట్టణ ప్రజలు ఎదురుచూస్తున్న ఆలయ విస్తరణ అభివృద్ధి తొందరలోనే అందరి సహాయ సహకారాలతో పూర్తి చేస్తామనీ తెలియజేశారు. వేములవాడ పట్టణ రాజన్న ఆలయ అభివృద్ధి సమాంతరంగా చేస్తూ ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుందని, 35 కోట్లతో అన్నదాన సత్రం నిర్మాణం కోసం టెండర్లు పూర్తి అయ్యాయి, వేములవాడ రాజన్న ఆలయంలో 76 కోట్ల చేపట్టబోయే అభివృద్ధి పనులకు టెండర్లు పూర్తి అయ్యాయని తెలిపారు. ప్రస్తుతం 150 కోట్లతో అన్ని అభివృద్ధి పనులు పూర్తి చేస్తా మని, వచ్చే బడ్జెట్ లో కూడా నిధులు కేటాయింప చేసుకుని దశలవారీగా రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేసుకుందామనీ అన్నారు. ఈ అందరి ఆలోచనలకు అనుగుణంగానే రాజన్న ఆలయ విస్తరణ అభివృద్ధి ఉంటుందన్నారు. రాజన్న ఆలయ అభివృద్ధి విస్తరణ చేసే సమయంలో రాజన్న భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులతో పాటు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. రాజన్న ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నారు.

# ప్రతి మండల కేంద్రంలో ప్రతి ఆదివారం అంబేద్కర్‌ను స్మరించుకోవాలి

*(మొదటి పేజీ తరువాయి)*

భారతదేశానికి అంబేద్కర్ అందించిన ఆలోచన విశ్వవ్యాప్తం అని కొనియాడారు. బడుగు, బలహీన వర్గాలు, వెనుక బడిన వర్గాలు, మైనారిటీస్ కోసం అనేక పోరాటాలు మహనీయులు చేసారని గుర్తు చేశారు. రాజ్యాంగంలోని రక్షణలు చాలా వెనుక బడిన వర్గాలు తెలుసుకోకుండా ఉన్నారు. ప్రతి ఆదివారం నిమ్న వర్గాలకు సంబంధించిన ఒక ముఖ్యమైన ఆర్టికల్ పై వివరణ చెప్పవాల్సిందిగా సూచించారు. జిల్లా కేంద్రంలో జరుగుతున్నా ఇట్టి కార్యక్రమం ప్రతి మండల కేంద్రంలో నిర్వహించాలని సూచించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర బొగ్గుగని కార్మిక సంఘము గౌరవ అధ్యక్షులుగా నియామకం అయిన



కొప్పుల ఈశ్వర్ ను ప్రతి ఆదివారం అంబేద్కర్ స్మరణం కార్యక్రమ నిర్వాహ కులు నల్ల శ్యామ్ సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో ఓరగంటి రమణా రావు, మేనేని రవిందర్ రావు, గోస్కుల జలందర్, మాధవ రావు, బొల్లం రమేష్, నేరెళ్ల గంగారెడ్డి, ఆనం తుల కాంతారావు తెలంగాణ శక్తి ఎడిటర్, తక్కళ్ళ దేవయ్య మట్టిపూలు పత్రిక ఎడిటర్, మద్దెల నారాయణ, నకుమల్ల లక్ష్మీనారాయణ, కాయితి శ్రీనివాస్,పల్లె రవి, బొట్ల విజయ్ రతన్, చెనల్ల సుమన్, బొల్లం ప్రభాకర్, జవ్వాజి శంకర్, బత్తుల ప్రదీప్ రావు, పొనగంటి రాజయ్య, బుర్ర ప్రవీన్, పొనగంటి రాజారత్నం, బలేని ఆనందరావు, లక్ష్మణ్, దాసండ్ల కమలాకర్, పడిదం వెంకటేష్, నల్ల సురేష్, తూము వెంకటేష్,తూము పూర్ణచందర్, ముద్దమళ్ళ ప్రవీణ్ కుమార్, దాసరి లచ్చయ్య, బొల్లం రమేష్, కంటె అంజయ్య, బొంకంటి రవి, నర్ర రాజేందర్, కడమండ వెంకటి, ఆవారి చందు, భీమ సత్తయ్య, బలభక్తుల కిషన్, అటుకుల సులోచన, ఎడ్ల లక్ష్మీరవి చెందోలి సర్పంచ్, మ్యాదరి శ్రీహరి, దాసరి ప్రవీణ్, రాగం రమేష్, జనప వెంకటేష్, బుయ్య శాంతయ్య, బత్తుల రాజేందర్, మూగల జలందర్, సంగ మల్లేశం, శ్రీపతి మనోహర్, మెహమ్మద్ శమీ,తదితరులు మహిళలు అధిక సంఖ్యలో హాజరైనారు.

## గడచిన కాలం... మరువని స్నేహం

# పోలీసు మిత్రుల ఆత్మీయ సమ్మేళనం

సూర్య జగిత్యాల



జీవితంలో కాలం గడిచిన తమ స్నేహాన్ని మరువమని1989వ సంవత్సరం పోలీస్ కానిస్టేబుల్ బ్యాచ్‌కు చెందిన పోలీస్ మిత్రులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.జగిత్యాల పట్టణంలో నిర్వహించిన ఈ సమ్మేళనంలో హోదాలకు అతీతంగా కార్యక్రమం జరుపుకున్నారు. జగిత్యాల జిల్లాలో వివిధ హోదాల్లో పలు పోలీస్ స్టేషన్ల లో విధులు నిర్వహిస్తున్న పోలీస్ మిత్రులు నిర్వహించుకున్న కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 1989 బ్యాచ్ కు చెందిన ప్రస్తుత జగిత్యాల ఇంటలిజెన్స్ జోనల్ ఇన్స్పెక్టర్ బానాల రాజేందర్ హాజరుకాగా జగిత్యాల స్పెషల్ బ్రాంచ్ ఏఎస్సై రాజేశుని శ్రీనివాస్, జగిత్యాల ఎస్పి హెడ్ కానిస్టేబుల్ బోయిని శ్రీనివాస్, జగిత్యాల ఇంటెలిజెన్స్ నియోజకవర్గం ఇంచార్జ్ హెడ్ కానిస్టేబుల్ వావిలాల గంగాధర్ ల ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. మొదట ఇదే బ్యాచ్ కు చెందిన వివిధ ఘటనల్లో అమరులైన పోలీస్ మిత్రులను స్మరించుకొంటూ రెండు నిముషాలు మౌనం పాటించి వారికి నివాళులర్పించారు. అనంతరం వారి గత స్మృతులు చర్చించుకుంటూ పదవి విరమణ పొందిన వారి కుటుంబ, ఆరోగ్య పరిస్థితులను పదవి విరమణ అనంతరం కుటుంబాలతో గడుపుతున్న తీరును ఒకరినొకరు పంచుకు న్నారు. 36ఏళ్ల తరువాత కలిసిన పోలీసు మిత్రులందరు ఆనందంతో అలింగనం చేసుకొని సహపంక్తి భోజనాలు చేసి ఆత్మీయ వీడ్కోలు తీసు కున్నారు. కార్యక్రమంలో సంఘని చంద్రశేఖర్, మధు, వేణు, చంద్రయ్య, సంధాని, అంజయ్య, రషీద్, భిక్షపతి, మల్లయ్య, శంకర్, రాజేశం, చిలుక శ్రీనివాస్, రవీందర్, గోపీ లు పాల్గొన్నారు.

## బేడ బుడగ జంగాల నాయకులు రాజకీయంగా ఎదగాలి

సూర్య హుజురాబాద్



రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడం ద్వారా బేడ బుడగ జంగాల నాయకులు రాజకీయంగా ఎదగాలని బేడ బుడగ జంగం జన సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిరిపాటి వేణు అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ త్వరలో రాబోతున్న స్థానిక సంస్థల ఎలక్షన్లలో రాజకీయంగా బేడ బుడగ జంగాలకు చెందిన వ్యక్తులు వివిధ పదవులకు పోటీ చేసి విజయం సాధించాలని అన్నారు. బుడగజంగాలు బలంగా ఉన్నచోట ఐకమత్యంగా ఉండి వారిని గెలిపించుకోవడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఐక్యంగా లేకపోతే రాజకీయంగా ఎదగలేమని, ప్రతి ఒక్కరూ కుల కట్టు పాటిస్తూ ప్రతి ఒక్కరిని గెలిపించుకునే విధంగా తమ శక్తి యుక్తులను ప్రదర్శించాలని, వారి గెలుపుకు ఉపయోగపడాలని అన్నారు. రాజకీయంగా ఎదిగినప్పుడే ప్రభుత్వం ద్వారా లభించే మన హక్కుల సాధన సులభం అవుతుందని అన్నారు. ఎంతో కాలంగా వెనుకబడిన కులం అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు.

## వర్షాలు సమృద్ధిగా కురవాలని కనికలమ్మకు పూజలు

సూర్య కొడిమ్యాల



కొడిమ్యాలకు చెందిన రెండు రెడ్డి సంఘాల ఆధ్వర్యంలో బొల్లెంచెరువు గ్రామ శివరులో వెలిసిన కనికలమ్మకు యేట నిర్వహించే పూజలో భాగంగా రెండు రెడ్డి సంఘాల పిలుపు మేరకు వివిధ సంఘాల రైతులు పాల్గొని ఘనంగా పూజలు నిర్వహించి వర్షాలు సమృద్ధిగా కురవాలని వారి పాడి పంటలు సమృద్ధిగా పండాలని ఆ కనికలమ్మకు మొక్కుకున్నారు అనంతరం మహిళలు పిల్ల పాపలతో బతుకమ్మ ఆటలు ఆడారు, అక్కడే అందరూ కలిసి వంట చేసుకొని భోజనాలు చేశారు ఈ కార్యక్రమం లో కొడిమ్యాల అలాగే వివిధ గ్రామాల రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## మంత్రిని కలిసిన రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు

సూర్య చందుర్తి



తెలంగాణ రాష్ట్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబును రాజ న్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షు లు భీమరాజు కనకరాజు మర్యాద పూర్వకంగా రోడ్డు మార్గంలో ఆది వారం రోజునకలిసి మంత్రిని శాలు వాతో సన్మానించారు. అనంతరం చందుర్తి మండల పరిధిలో ఉన్న సమస్యల గురించి చర్చించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వేములవాడ నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు ఉన్నారు.



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

సోమవారం 21 జూలై 2025



# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగరేయాలి

**-మాజీ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, యెండల లక్ష్మీనారాయణ -గ్రామీణులకు సంక్షేమ పథకాలను అందిస్తున్నది మోదీ ప్రభుత్వమే**

**- బీజేపీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి**

**సూర్య, రాజన్న సిరిసిల్ల.**



రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరవేయాలని కార్యకర్తలకు మాజీ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, యెండల లక్ష్మినారాయణ పిలుపునిచ్చారు.రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో రెడ్డబోయిన గోపి అధ్యక్షతన స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల సమావేశం జరిగింది.

ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు యెండల లక్ష్మినారాయణ, వేములవాడ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి చెన్నమనేని వికాస్ రావు హాజరై కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా పోటీ చేసేందుకు బిజెపి సిద్ధంగా ఉందని, గ్రామాల్లో అభివృద్ధి పనులకే కాదు, గ్రామీణ ప్రాంతవాసులకు సంక్షేమ పథకాలను అందిస్తున్నది ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వమేనన్నారు. కేంద్రం చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజలకు వివరించి స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామస్థాయి,వార్డ్ స్థాయి నుంచి జిల్లా పరిషత్ చైర్మన్ వరకు బీజేపీ అభ్యర్థులనే గెలిపించాలని కార్యకర్తల సత్తా చాటాలని అన్నారు. భారత ప్రధాని మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం మూడు నెలల రేషన్ బియ్యం ఇచ్చిందని ,రైతులకు బోనస్ ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ మోసం చేసిందని దుయ్యబట్టారు. దేశంలో మతం పేరుమీద ఓట్లు అడిగిన పార్టీ కాంగ్రెసేనని విమర్శించారు. బీసీ రిజర్వేషన్ల పేరుతో రాజకీయాలు చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేబినెట్‌లో ఎంత మంది బీసీలు ఉన్నారని ప్రశ్నించారు. కుల గణన ప్రకారం కనీసం 8 మంత్రిత్వ పదవులు బీసీలకు ఉండాలన్నారు,.మతపరమైన రిజర్వేషన్లు ఉండకూడదని బీఆర్ అంబేద్కర్ స్పష్టం చేశారని,ఆ రాజ్యాంగాన్ని తాము గౌరవిస్తామని వెల్లడించారు. రాష్ట్రంలో వేలాది గ్రామాలకు అభివృద్ధికి నిధులు మంజూరు చేసింది బిజెపి కేంద్ర ప్రభుత్వమేనని, గ్రామాల్లోకి వెళ్లి కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అల్లాడి రమేష్ ,స్టేట్ కౌన్సిల్ మెంబర్ మ్యాన రాంప్రసాద్, కరీంనగర్ పార్లమెంటు కో కన్వీనర్ దశరథం రెడ్డి, ఆడెపు రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, సిరిసిల్ల, వేములవాడ అసెంబ్లీ కన్వీనర్ మల్లారెడ్డి,మరుత సత్తయ్య, స్థానిక సంస్థల ఎన్నికల జిల్లా కన్వీనర్ పొన్నాల తిరుపతిరెడ్డి, సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్, మండలాల అధ్యక్షులు, పదాధికారులు, వివిధ మోర్చా జిల్లా నాయకులు, తాజా మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## తెలంగాణ కోసం జీవితాన్ని ధారబోసిన మహనీయుడు ప్రో. జయశంకర్

**- రాజకీయాలకు తావు లేకుండా.. ప్రో జయశంకర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకుందాం**

**- సిరిసిల్ల కాంగ్రెస్ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి**

**సూర్య, గంభీరావుపేట**



తెలంగాణ కోసం జీవితాన్ని ధారబోసిన మహనీయుడు, ప్రొఫెసర్ జయశంకర్ అని రాజకీయాలకు తావు లేకుండా అయన విగ్రహాన్ని ఏర్పాటు చేసుకుందామని సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం గంభీరావుపేట మండల కేంద్రంలోని ఆలుమగల చెరువు కట్టపై ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహ నిర్మాణానికి అధికారులు కూల్చిన గద్దెను విశ్వబ్రాహ్మణ సంఘ నాయకులు , స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కేకే మాట్లాడుతూ, మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం పెట్టడం హర్షదాయకమని అన్నారు. తెలంగాణ ఉద్యమానికి తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో అన్ని పార్టీల రాజకీయ నాయకులు కలిసి భూమి పూజ చేసినప్పటికీ కొంతమంది గిట్టని వాళ్లు ఇక్కడ ప్రో.జయశంకర్ విగ్రహం పెట్టవద్దని ఫిర్యాదు చేయడం వలన అధికారులు గద్దెను కూల్చడం విషాదకరమన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాడితేనే అందరి జీవితాలు బాగుపడతాయని రాష్టం కోసం అహర్నిశలు కృషిచేసిన గొప్ప వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ అని అన్నారు. జయశంకర్ ఒక కులానికి ఒక మతానికి సంబంధించిన వ్యక్తి కాదన్నారు. ఆగస్టు 6న జయశంకర్ జయంతి సందర్భంగా గంభీరావుపేట మండల కేంద్రంలో రాజకీయాలకు తావు లేకుండా విగ్రహం ఏర్పాటు చేసుకుందామని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హమీద్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కొమిరిశెట్టి తిరుపతి, విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు వేణు సంఘ సభ్యులు నాయకుల తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన సిరిసిల్ల పద్మశాలి సంఘం నామినేషన్ల పర్వం

**- అధ్యక్ష స్థానానికి ఒకే ఒక నామినేషన్**

**- చివరి గంటలో ఉద్రిక్త పరిస్థితులు, మోహరించిన పోలీసులు**

**సూర్య, రాజన్న సిరిసిల్ల**



తెలంగాణ రాష్ట్రంలోనే అత్యధిక పద్మశాలి జనాభా కలిగిన సిరిసిల్ల పద్మశాలి సంఘం నామినేషన్ల ప్రక్రియ ఉద్రిక్త పరిస్థితుల మధ్య ముగిసింది. అత్యంత ప్రతిష్టాత్మకమైన సిరిసిల్ల పద్మశాలి సంఘం ఎన్నికలు ఈనెల 27న జరగనున్నాయి. ఆదివారం జరిగిన నామినేషన్ల ప్రక్రియలో అధ్యక్ష స్థానానికి ఒకే ఒక్క నామినేషన్ ప్రముఖ వస్త్ర వ్యాపారి దూడం శంకర్ వేయగా, ఉపాధ్యక్ష స్థానానికి మోర రవి,గాజుల బాలయ్యలు నామినేషన్ వేశారు. ప్రధాన కార్యదర్శి స్థానానికి మండల సత్యం, గజ్జెల్లి సత్యనారాయణలు నామినేషన్ దాఖలు చేయగా, కోశాధికారి స్థానానికి జిందం దేవదాస్,యెల్లే శ్రీనివాసులు నామినేషన్ వేశారు. సహాయ కార్యదర్శిగా కోడం శ్రీనివాస్ నామినేషన్ దాఖలు చేశారు. మరోవైపు పట్టణంలోని 39 వార్డులకు గాను 8, 9, 10,15,26 27 వార్డులలో ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాకపోగా, 1,2,6,17,21,22,24,30,31,35 వార్డులలో రెండేసి నామినేషన్లు దాఖలు అయ్యాయి. పద్మశాలి సంఘం ఎన్నికల ప్రక్రియలో భాగంగా సోమవారం నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణ జరగనుండగా, ఈనెల 27 ఆదివారం పోలింగ్ నిర్వహించనున్నారు. నామి నేషన్ల సందర్భంగా చివరి గంటలో స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకుంది. అధ్యక్ష స్థానానికి నామినేషన్ వేసేందుకు రాపెల్లి కళ్యాణ్ ప్రయత్నించగా కొద్దిసేపు ఉద్రిక్తత చోటు చేసుకుంది.అంతకుముందు బిజెపి నాయకులు కూడా నామినేషన్ వేయనివ్వడం లేదంటూ అసహనం వ్యక్తం చేశారు. గొడవ ముదురుతుండడంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. ఎట్టికేలకు పద్మశాలి సంఘం నామినేషన్ల ప్రక్రియ ముగిసింది.

## ఈ నెల 27 రాజన్నసిరిసిల్లకు మంద కృష్ణ మాదిగ సభ

**- భారీగా తరలిరావాలి**

**- ఏమ్మార్పిఏస్ జిల్లా ఇంచార్జి పుట్టరవి మాదిగ.**

**సూర్య, ఇల్లంతకుంట.**



ఈ నెల 27 న రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఏమ్మార్పిఏస్ ఆధ్వర్యంలో నిర్వహించే సభ కు ఏమ్మార్పిఏస్ వ్యవస్థపాక అధ్యక్షులు, పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా హాజరువుతున్నారని, భారీగా తరలిరావాలని జిల్లా ఇంచార్జి పుట్టరవి మాదిగ పిలుపునిచ్చారు. ఆదివారం మండలకేంద్రంలో ఏమ్మార్పిఏస్ మండల అధ్యక్షులు మంద రాజు మాదిగ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా ఇంచార్జి పుట్టరవి మాదిగ హాజరై మాట్లాడుతూ ప్రభుత్వాలపై పెన్షన్ల పెంపు కోసం, వికలాంగులకు రూ.2వేల నుండీ రూ.4 వేలను సాధించడం మంద కృష్ణ మాదిగకే సాధ్యమైందని తెలిపారు.

## ఇల్లంతకుంట మండల వికలాంగుల పోరాట సమితి కన్వీనర్ గా కేతిరెడ్డి లక్ష్మారెడ్డి

**సూర్య,ఇల్లంతకుంట**

ఇల్లంతకుంట మండల కేంద్రంలో మండల ఏమ్మార్పిఏస్ అద్వర్యలో ఇల్లంతకుంట వికలాం గుల పోరాట సమితి కన్వీనర్ గా సోమాం౦పేట గ్రామానికి చెంది న కేథీరెడ్డి లక్ష్మారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగుల సంక్షేమానికి ఎనలేని కృషి చేస్తున్న మంద కృష్ణ మాదిగ సభ కు వికలాంగులు భారీ సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ మచ్చ రాజేశం మాదిగ,మండల ఉపాద్యాక్షులు కాసుపాక సురేష్ ,సీనియర్ నాయకులు పసుల వెంకట్,నాయకులు లక్ష్మణ్, మంజుల, లావణ్య, రాజయ్య , బీడీ కార్మికులు, పెన్షన్ దారుల పాల్గొన్నారు.

## నేడు గాలిపల్లి లో ఉచిత కంటి వైద్య శిబిరం

**సూర్య, ఇల్లంతకుంట**

నేడు(సోమవారం) గాలిపల్లి లో ఉచిత కంటి పరీక్ష వైద్య శిభిరం నిర్వహించనున్నట్లు గాలిపల్లి రెడ్డి సంఘం అధ్యక్షులు సింగిరెడ్డి కరుణాకర్ రెడ్డి ఆదివారం ప్రకటనలో తెలిపారు. శరత్ మాక్సివిజన్ సూపర్ స్పెషాలిటీ కంటి ఆసుపత్రి, (కరీంనగర్) వారు నిర్వహించే శిభిరాన్ని సద్వినియోగంచేసుకోవాలని కోరారు.అన్నిరకాల ప్రైవేటు ఆరోగ్య బీమా పాలసీ, ఆరోగ్యశ్రీ సింగరేణి, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, రిటైర్డ్ పెన్షనర్లు,(ఇ హెచ్ ఏస్), ఆరోగ్య భద్రత (పోలీసు శాఖ) నగదు రహిత కాంటాక్ట్ ఆపరేషన్లకు అర్హులని వివరించారు.

## పోచమ్మతల్లీ నీ దయ మాపై వుండాలి

**-యాదవ సంఘం ఆధ్వర్యంలో బోనాలు**

**సూర్య, ఇల్లంతకుంట**



మండలం లోని రేపాక గ్రామ యాదవ సంఘం ఆధ్వర్యంలో గ్రామ దేవత పోచమ్మతల్లి నీ దయ మా పై ఎప్పుడు వుండాలని బోనాలు తీసి మొక్కులు చెల్లించుకున్నారు.గ్రామ యాదవ సంఘం అధ్యక్షుడు పొట్ల లింగం ఆధ్వర్యంలో ఉదయం నుండీ ముత్యాల పోచమ్మ తల్లి కి మహిళలు బోనాలు నెత్తిన పెట్టుకోని పురవీధుల గుండా ఒగ్గు డోలు చప్పుల్లా మధ్య ఊరేగింపుగా మహిళలలు పూనకాలతో, యువకులు నృత్యాలు చేస్తూ, కేరింతలు వేస్తూ ఆలయం వరకు చేరుకోని అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, నైవేద్యం సమర్పించారు. ఈ యేడు వర్షాలు సంవృద్ధిగా కురిసి, పాడి పంటలు బాగా పండేలా మీ చూపు వుండాలని వేడుకున్నారు. మొక్కుకున్నారు.ఈకార్యక్రమం లో యాదవ సంఘం సభ్యులు తోడేటి కనుకయ్య,దుగ్యాని మహేందర్,సీత మల్లయ్య,కోడిసేల చంద్రయ్య, కుంట య్య, రాములు తో పాటు మహిళ భక్తురాళ్లు,తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారంలో జర్నలిస్టు పాత్ర కీలకం

## - ఎస్కేఎన్ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ అరిగల అశోక్ కుమార్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ప్రజా సమస్యల పరిష్కారంలో జర్నలిస్టులదే కీలకపాత్ర అని ఎస్కేఎన్ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ అరిగల అశోక్ కుమార్ అన్నారు. ఎస్కేఎన్ఆర్ డిగ్రీ కళాశాల వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ జిల్లా కార్యవర్గ సభ్యులను ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్కేఎన్ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి అనుసంధానంగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారంలో కీలక పాత్ర పోషిస్తున్న జర్నలిస్టుల సేవలు మరువలేనివని అన్నారు. త్వరలో జరగబోయే ఎస్కేఎన్ఆర్ డిగ్రీ



కళాశాల 60వ వార్షికోత్సవంలో జర్నలిస్టు సహకారం ఉండాలని కోరారు. జర్నలిస్టుల యూనియన్ జిల్లా అధ్యక్షులు చీటీ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో నాలుగవ స్తంభంగా పరిగణించే జర్నలిస్టులు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారని, వాటి పరిష్కారం కోసం తాము చేస్తున్న కృషికి సమాజం కూడా తమకు అండగా నిలువాలని కోరారు. వాకర్స్ యూనియన్ అధ్యక్షుడు గుండా సురేష్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన జర్నలిస్టు యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు చీటీ శ్రీనివాసరావు, బెజ్జంకి సంపూర్ణ చారి, కోశాధికారి సిరిసిల్ల వేణు గోపాల్, ఉపాధ్యక్షుడు హైదర్ అలీ, సహాయ కార్యదర్శులు గుర్రం చంద్రశేఖర్, చింత నరేష్ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయుడు కోడిపల్లి పురుషోత్తం రెడ్డి, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గుండా సురేష్, ఉపాధ్యక్షుడు పిల్లి శ్రీనివాస్, కోశాధికారి ఎంబారి శ్రీనివాస్, ఎర్ర నరసయ్య, చల్ల లక్ష్మారెడ్డి, రామేశ్వరరావు, అత్తినేని శంకర్, ములాసపు రాజన్న, పురుషోత్తం రెడ్డి, శ్రీధర్ రావు, రమణారావు, రఘునందన్, పరంధాం, రాజు, ముషీరుద్దీన్, గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ విద్యార్థుల్లో జోష్ నింపిన సాంస్కృతిక వేడుకలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

విద్యార్థులకు సామాజిక అవగాహనతో పాటు విద్యా అవసరమని తద్వారా వారికి సమాజంలో సంపూర్ణ అవగాహన వస్తుందని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. జోష్ పేరుతో ధరూర్ రెడ్డి ఫంక్షన్ హాల్లో ఆదివారం నిర్వహింపబడిన జగిత్యాల అల్ఫోర్స్ జూనియర్ కళాశాలల సాంస్కృతిక వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు





ప్రాంగణంలో ఏర్పాటు చేసిన చదువుల తల్లి సరస్వతి మాత విగ్రహానికి పూజ కార్యక్రమాన్ని నిర్వహించి విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు సామాజిక స్పృహతో పాటు పలు కళల పట్ల అవగాహన కల్పించాలని మరియు కలల వైభవాన్ని విద్యార్థులకు స్పష్టంగా తెలియజేయడం ద్వారా వారికి అందులో పాల్గొనడానికి ఆసక్తి వస్తుందని చెప్పారు. నేటి పోటీ ప్రపంచంలో ప్రతి విద్యార్థికి సాంస్కృతిక కార్యక్రమాల పట్ల కనీస అవగాహన ఉండడమే కాకుండా వాటిలో పాల్గొనేందుకు ఉత్సాహం ప్రదర్శించి పాల్గొని ఉపశమనం పొందాలని వారు సూచించారు. సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనడం ద్వారా మన సంస్కృతి సాంప్రదాయాలను సైతం పరిరక్షించిన వారవుతామని వారు సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం అల్ఫోర్స్ విద్యాసంస్థలకే సాధ్యమవుతుందని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని వారు చెప్పారు. 1991 లో ప్రారంభమైన అల్ఫోర్స్ విద్యాసంస్థలు నేటికీ తరగని ఉత్సాహంతో విద్యార్థులకు రెట్టింపైన నాణ్యతతో విద్యను అందిస్తూ ఎంతోమంది విద్యార్థుల భవిష్యత్తుకు పునాది వేసిందని తెలియజేశారు. ఇటీవల కాలంలో పలు ప్రతిష్టాత్మక విద్యా సంస్థలైన ఐఐటీలలో, ఎన్ఐటీలలో ఐఐఐటీలలో, ఎయిమ్స్ లో సీట్లు సాధించిన విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ఘనంగా సన్మానం చేశారు.కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆలోచింపచేసాయి.అదే విధంగా వార్షిక ప్రణాళికలో భాగంగా అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను సైతం ఘనంగా సన్మానించారు.

# ఎస్బిఐ లైఫ్ బీమా చెక్కు నామినికి అందజేత

**సూర్య జగిత్యాల**

పొలం పనులు చేస్తు ప్రమాదవశాత్తు మృతి చెందిన బద్ది భీమయ్య అనే వ్యక్తి కుటుంబానికి 30 లక్షల రూపాయల ఎస్బిఐ లైఫ్ భీమా చెక్కును సంస్థ. ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ జగిత్యాల బ్రాంచి పాలసీదారుడు,జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలానికి చెందిన బద్ది భీమయ్య అనే వ్యక్తి. ఇటీవల పొలం పనులు చేస్తుండగా పొలంలో జరిగిన ప్రమాదం వలన ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించాడు. ఎస్బిఐ లైఫ్ జగిత్యాల బ్రాంచ్ బీమా చెల్లింపును తొందరగా జరిపించారు. బీమా చెక్కును బద్ది భీమయ్య భార్య అయిన బద్ది పోచ మ్మకు, కొడుకు కోడలు బద్ది సం తోష్, బద్ది నర్మద సమక్షంలో చెక్కును అందజేయడం జరిగింది. భీమయ్య కుటుంబానికి ఎస్బిఐ లైఫ్ ఆర్థికంగా రక్షణగా నిలిచారు. ఈ సందర్భంగా ఎస్బిఐ లైఫ్ ప్రతినిధులు మాట్లాడుతూ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రతీ వ్యక్తి జీవితానికి తప్పనిసరి అని లైఫ్ ఇన్సూరెన్స్ అనేది ప్రతి వ్యక్తి జీవితంలో నిత్య అవసరంగా జీవితంలో తప్పనిసరిగా చేసుకోవలసిన అంశం అన్నారు. కుటుంబంలోని ఒక వ్యక్తి మరణించినట్లయితే ఆ కుటుంబానికి తీరని లోటు అయినప్పటికీ వ్యక్తి తీసుకున్న ముందు చూపు ఆలోచన విధి విధానం వల్ల ఆ కుటుంబానికి ఆర్థికంగా రక్షణ కల్పించేదే ఇన్సూరెన్స్. ఆ కుటుంబానికి ఆర్థికంగా రక్షణతో పాటు ఆర్థిక పరమైన బరోసా కూడా ఉంటుంది ఇది అందరూ తెలుసుకోవలసిన ముఖ్యమైన విషయం ప్రతి వ్యక్తి ఇన్సూరెన్స్ చేసుకోవడం వారి యొక్క విధి విధానంగా మార్చుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎస్బిఐ లైఫ్ డి.ఎస్.ఎం మూల అనిల్, టెరిటరీ మేనేజర్ భారతం రాజేష్ కుమార్, ఆర్థిక సలహాదారులు బొల్లం అజయ్ కుమార్ గ్రామం మోతే, బిల్ల స్వామి గ్రామం భీమారం, నవీన్ గ్రామం రేచపెల్లి, ఇతర సలహాదారులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా పోచమ్మ తల్లి బోనాలు

**సూర్య జగిత్యాల అర్బన్**



జగిత్యాల జిల్లా కేంద్రంలో ఆదివారము పోచమ్మ తల్లి బోనాల కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు.కోరిన మొక్కులు తీర్చే కొంగు బంగారమైన పోచమ్మ తల్లికి జగిత్యాల పట్టణ పురవీధుల్లో ర్యాలీగా వెళ్లి బోనం సమర్పించారు. పట్టణంలోని గోవిందు పల్లె హరిహర నగర్ కాలనీ మహిళల ఆధ్వర్యంలో ఇంటికో బోనం నెత్తిన ఎత్తుకుని ఘనంగా పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించారూ. మహిళలతో ఊరేగింపు కార్యక్రమంలో జగిత్యాల తాజా మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కొలగాని ప్రేమలత సత్యం, హరిహర కాలనీ వాసులు,మహిళలు, నాయకులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యుల వనభోజనం మహోత్సవం

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణ ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని మూట పెల్లి వెంకటేశ్వర స్వామి దేవాలయ ఆవరణలో ఆషాడ మాస వనభోజన మహోత్సవం ఘనంగా నిర్వహించారు.పట్టణంలోని 100 మంది కుటుంబ సభ్యులంతా కలిసి ఒకే చోట చేరి ఆటపాటలతో సరదాగా గడిపారు.విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ మహిళా అధ్యక్షురాలు జిల్లా లావణ్య,ప్రధాన కార్యదర్శి సిద్ధంశెట్టి స్వప్న,కోశాధికారి అయిత మాధవి. తదితరులు పాల్గొన్నారు

## ఐఎంఏ క్రికెట్ లీగ్ పోటీలలో డా. జైపాల్ రెడ్డి జట్టు విజయం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**




జగిత్యాల జిల్లా కేంద్రంలో ఇండి యన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహిం చిన క్రికెట్ లీగ్ పోటీలలో డా. జైపాల్ రెడ్డి జట్టు డా. రామకృష్ణ జట్టుపై గెలుపొంది కప్పు గెలుచుకున్నారు. ఈ కార్యక్రమానికి ఎస్ కే ఎన్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అరిగెల అశోక్ ముఖ్య అతిథిగా హాజరై విజేత జట్టుకు కప్పు ప్రధానం చేసి అభినందించారు. ఈ కార్య క్రమంలో ఐఎంఏ అధ్యక్షులు డా.హేమంత్, ప్రధాన కార్యదర్శి డా.ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ వైద్యులు డా.సతీష్ కుమార్, డా.మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నాచుపల్లిలో ఘనంగా పోచమ్మ బోనాల పండగ

**- ముఖ్య అతిథిగా పాల్గొన్న మేనేని రాజ నర్సింగరావు**

**సూర్య కొడిమ్యాల**

నాచుపల్లి పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు సిరిసిల్ల సురేష్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా పోచమ్మ బోనాలు పండగ జరుపుకున్నారు.ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సింగిల్ విండో చైర్మన్ మేనేని రాజ నర్సింగరావు పాల్గొనడం జరిగింది. కార్యక్రమంలో అధ్యక్షులు సిరిసిల్ల సురేష్ ఉపాధ్యక్షులు వీరబత్తిని శ్రీను, ప్రధాన కార్యదర్శి వీరభత్తిని గణేష్ , కోశాధికారి ఐట్ల గంగాధర్, మధు, గోపి, దశరథం, మురళి, సుకుమార్, గణేష్ లక్ష్మీరాజం కుల బంధువులు తదితరులు పాల్గొని ఘనంగా బోనాల పండగ జరుపుకున్నారు.





నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
పెద్దపల్లి
సోమవారం 21 జూలై 2025 5


# నిరుపేదలకు సన్నబియ్యం ఇచ్చిన ఏకైక రాష్ట్రం తెలంగాణ

## - అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు - ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

**సూర్య - పెద్దపల్లి రూరల్**

నిరుపేదలకు సన్నబియ్యం ఇచ్చిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని, ఇండ్లు లేని వారికి ఇందిరమ్మ ఇల్లు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. మండలంలోని రాంపల్లి, మారేడు గొండ, గుర్రంపల్లి గ్రామాల్లో ఆదివారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన అనంతరం ఆయా గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను అందజేసి స్థానిక నాయకులతో ఎమ్మెల్యే ఇంటి నిర్మాణం కోసం ముగ్గు పోశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ ఏడాదిన్నర కాలంలోనే ఇచ్చిన 10 హామీలను నెరవేర్చామని, ప్రతి గ్రామంలో లక్ష లాది రూపాయలతో సిసి రోడ్లు డ్రైనేజీల నిర్మాణం చేపడుతున్నామని అన్నారు. గ్రామాలలో ఇందిరమ్మ గృహాల మంజూరు, అభివృద్ధి కార్యక్రమాల నిర్మాణాలు చేపట్టామని అన్నారు.





పెద్దపల్లి నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డును అందిస్తున్నామని, గత పది సంవత్సరాలు రేషన్ కార్డ్ డబుల్ బెడ్ రూమ్ ఇచ్చిన పాపాన గత ప్రభుత్వం పోలేదని ఇచ్చిన మాట ప్రకారం రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు అందిస్తున్నామని పేర్కొన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో 31 కోట్ల రూపాయల బోనస్ ను అందించిన ఘనత మనదేనని పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారం చేపట్టినప్పటి నుండి చివరి ఆయకట్ట వరకు రైతులకు నీరందిస్తున్నామని 29 రాష్ట్రాలలో సన్న బియ్యం ఇచ్చిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వమే నని పేర్కొన్నారు. రేషన్ కార్డుల ద్వారా నిరు పేదలందరికీ సన్న బియ్యం అందించి మూడు పూటలా భోజనం చేసేలా తమ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు. 80%పై చిలుకు మందికి కరెంట్ బిల్లు ఉచితంగా వస్తుందని అన్నారు. గత పాలకులు దళిత కాలనీలను చీకటిమయం చేసి వారు, కారు చీకట్లో మగ్గేలా పాలనను కొనసాగించారని ముక్కు పిండి కరెంట్ బిల్లులు బస్సులు చేసిన సందర్భాలు ఉన్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో 200 యూనిట్ల వరకు ఫ్రీ కరెంట్ ఇచ్చిన ఘనత తమదేనని పేర్కొన్నారు. 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ అందిస్తున్నామని ఫ్రీ బస్సు ను మహిళలకు అందిస్తున్నామని రైతు భరోసాను ఇచ్చామన్నారు. సన్న వడ్లకు బోనస్ ఇచ్చిన ప్రభుత్వం తమదేనని పేర్కొన్నారు. బి.ఆర్.ఎస్ పాలనలో సన్న వడ్లు పండించాలని చెప్పి రైతులను నట్టేట ముంచారని పేర్కొన్నారు. రైతులు పండించిన పంటకు వడ్ల కటింగ్ లేకుండా కొనుగోలు చేసిన ఘనత తమదేనని నియోజకవర్గంలో గతంలో ఇసుకను అమ్ముకున్న పాలకులు ఉన్నారని ప్రస్తుతం తాము అతి చౌకగా ఇసుకను అందిస్తున్నామని అన్నారు. అనంతరం రేషన్ కార్డుల ఇందిరమ్మ గృహాల ధ్రువీకరణ పత్రాలను లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కొప్పుల శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు లబ్ధిదారులు, పలు గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 28 ఏళ్ల తర్వాత కలుసుకున్నారు...

- సంతోషాన్ని పంచుకున్నారు
- అ"పూర్వ" విద్యార్థుల సమ్మేళనం

**సూర్య, సెంటినరీ కాలనీ**



28 యేళ్ళ తరువాత 1996-97వ సంవత్సరం 10వ తరగతి విద్యా ర్థులు సంతోషాన్ని పంచుకున్నారు. ఈ సంఘటన ఆదివారం సెంటినరీ కాలనీ లో శాతవాహన హైస్కూల్ విద్యార్థులు కలుసుకుని తమ అనుభవాలను పంచుకున్నారు. 1996-97వ సంవత్సరం 10వ తరగతి విద్యార్థులు గేట్-టు-గెదర్ ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా గత స్మృతులను పంచు కున్నారు. కుటుంబ నేపథ్యాలను, ఇతరత్ర విషయాలను ఒకరికి ఒకరు పంచుకున్నారు. అప్పటి మధుర జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అంద రూ ఆట పాటలతో అలరించారు. ఉపాధ్యాయులు అవదానుల శ్రీనివాస్, జి.నారాయణ, రాజేందర్,చంద్ర కిరణ్ లను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తాటి సతీష్, బుదిగే శ్రీధర్, సూర్య ప్రకాష్, వంశీ, కుమారస్వామి, వీణ, వనజ, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

## కవి రచయిత నూనె రాజేశంకు సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



కరీంనగర్ లోని ఫిలిమ్ భవన్‌లో తెలంగాణ రచయితల సంఘం ఆధ్వ ర్యంలో మహా కవి దాశరథి కృష్ణమాచార్య శతజయంతి ఉత్సవ సదస్సు, కవి సమ్మేళనం నిర్వహించడం జరిగింది. ఈ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గంగుల కమలాకర్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. కవులు, రచయితలు పాల్గొని మహాకవి దాశరథి రాసిన పాటలు, పద్యాలు, కవితలు ఆలపించారు. అందులో భాగంగా కవి రచయిత నూనె రాజేశం ముది రాజ్ పాల్గొని కవిత గానం చేశారు. అనంతరం నిర్వాహకులు, అధ్యక్షులు కొత్త అనిల్ కుమార్,గోమాటి శంకర్ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి గన్నమ రాజు గిరిజా,మహార్ బాబు, తిరునగరి శరత్, చందన్, గంగ్ర లక్షణ రావులు నూనె రాజేశంను శాలువాతో సన్మానించి ప్రశంసా పత్రంతో ఘనంగా సన్మానించారు.

## సింగరేణి ఇంటెక్ వెల్ వద్ద ఇద్దరు పంప్ ఆపరేటర్లను ఉంచండి

- ఏఐటియుసి ఆర్జీ- 1 బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీను

**సూర్య-గోదావరిఖని**



పట్టణానికి సమీపంలోని గోదావరి నది ఒడ్డున సింగరేణి వారు ఏర్పాటు చేసిన ఇంటెక్ వెల్ వద్ద షిఫ్ట్ కు ఇద్దరు పంపు ఆపరేటర్లు విధులు నిర్వ హించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని గుర్తింపు సంఘం ఏఐటియుసి ఆర్జీ-1 బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీను డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం గోదావరినది వద్ద ఉన్న సింగరేణి ఇంటెక్ వెల్ ను ఆయన సివిల్ డిపార్ట్మెంట్ ఏఐటియుసి కార్యదర్శి దాసరి శ్రీనివాస్, ఇతర నాయకుల తో కలిసి ఇంటెక్ వెల్ పరిసర ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఆదివారం రోజున యాజమాన్యం ఒక్క పంప్ ఆపరేటర్ కు మాత్రమే అవకాశం కల్పించడం ద్వారా అనేక అన ర్థాలు జరిగే అవకాశం ఉందని, కనుక ఇద్దరు పంపు ఆపరేటర్లను కేటా యించే విధంగా యాజమాన్యం తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. గత వారం డ్యూటీ లు నిర్వహిస్తున్న పంప్ ఆపరేటర్‌కి గుండె నొప్పి రావడం తో, మరొక పంప్ ఆపరేటర్ సహాయంతో హాస్పిటల్ కు వెళ్లడం జరిగిందని, ఒక్కరే పరిస్థలంలో ఉండడం ద్వారా అనుకొని సంఘటన ఎదురైతే ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఉంటుందని చెప్పారు. గతంలో వరద ముంపు ముంచుకొచ్చిన సమయంలో ఒక్కరు ఉండడం ద్వారా అనుకోని ప్రమాదం ఎదురైతే ఆ కార్మికుడు కుటుంబం రోడ్డున పడే అవకాశం ఉంటుందని తెలిపారు. సింగరేణి అధికారులు ఇప్పటికైనా స్పందించి ఇంటెక్ వెల్ వద్ద షిఫ్ట్ కు ఇద్దరు పంపు ఆపరేటర్లు విధులు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. రంగు శ్రీను వెంట నాయకులు తాని రాజబాబు, రంజిత్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా రేణుక ఎల్లమ్మ బోనాల ఉత్సవాలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం లద్నాపూర్ గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా రేణుక ఎల్లమ్మ బోనాల ఉత్సవాలు నిర్వహించారు. మహిళలు బోనాలను తలపై పెట్టుకుని ఊరేగింపును డప్పుచప్పుళ్లతో తీసుకువచ్చి బోనం నైవేద్యాన్ని అమ్మవారికి సమర్పించారు. రామగిరి పోలీసులు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తును నిర్వహించారు.

### బీసీలందరూ ఐకమత్యంగా ఉండి ఒకే తాటిపై ముందుకు సాగాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



బీసీలందరూ ఐకమత్యంగా ఉండి ఒకే తాటిపై ముందుకు సాగాలని సింగరేణి బీసీ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ దీటి చంద్రమౌళి, ఆర్జీ-3 & ఏపిఎ బీసీ అసోసియేషన్ అధ్యక్షులు కనవేన ఐలయ్య, సింగరేణి బీసీ అసోసియేషన్ సెంట్రల్ కమిటీ సభ్యులు కోల శ్రీనివాస్ లు అన్నారు . ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-2 ప్రాజెక్ట్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడానికి ఆర్డినెన్స్ జారీ చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఏ.రేవంత్ రెడ్డికి,మంత్రులకు, శాసన సభ్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ-3 గుర్తింపు ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఏ.ఆర్. సి.రెడ్డి, ఐఎన్టియుసి యూనియన్ ఆర్జీ-3 ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి, బీసీ అసోసియేషన్ నాయకులు తుమ్మ మధుసూదన్, మేనేజర్ రామారావు, బత్తుల రమేష్, కెవిన్ చారి, ఉయ్యాల కుమార స్వామి గౌడ్, సంపత్, దుండే రాజేందర్, మద్ది రాజకుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా గ్రంథాలయ చైర్మన్‌గా కోట రాజబాబు గౌడ్ నియామకంపై హర్షం

- మాజీ ఎంపిపి ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్

**సూర్య, సెంటినరీ కాలనీ**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ చైర్మన్‌గా కాంగ్రెస్ పార్టీ సీని యర్ నాయకుడు కోట రాజబాబు గౌడ్ ని నియమించిన ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకి, పీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీనుబాబుకి రామగిరి తాజా మాజీ ఎంపీపీ అరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడిగా ఎన్నో దశా బ్దాలుగా రాజకీయాల్లో ఉంటూ ప్రజా సేవ చేస్తూ, ఉమ్మడి రాష్ట్ర శాసనసభ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాద రావు ప్రతి గెలుపులో భాగమై..అదే స్ఫూర్తితో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రతి గెలుపులో బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ గా ఆయన కృషి అభినందనీయమన్నారు.కోట రాజబాబు అద్భుతంగా పని చేసి గ్రంథాలయం చైర్మన్ పదవికి వన్నె తీసుకువస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఉచిత శిక్షణ ద్వారా ఉపాధి అవకాశాలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

వాల్మీకి ఆవాసం, సేవా భారతి ద్వారా నిర్వహిస్తున్న ఉచిత శిక్షణ ద్వారా మహిళలకు, యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతా యని ప్రముఖ స్త్రీ వైద్య నిపుణురాలు డాక్టర్ జయంతి అన్నారు. వాల్మీకి ఆవాసం ద్వారా నిర్వహిస్తున్న ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం, ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రం ద్వారా శిక్షణ పొందిన 150 మంది శిక్షార్థులకు ఆదివారం వాల్మీకి ఆవాసంలో నిర్వహించిన కార్యక్రమంలో సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ జయంతి మాట్లాడుతూ గత 32 సంవత్సరాలుగా నిర్వహి స్తున్న వాల్మీకి ఆవాసం ద్వారా ఎంతో మంది నిరుపేద విద్యార్థులు వివిధ హోదాల్లో స్థిరపడడం ఆనందదాయకం అన్నారు. మహిళల కోసం ఉచిత కుట్టు శిక్షణ, కంప్యూటర్ శిక్షణను




అందజేసి వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించ డమే కాకుండా ఆర్థిక స్వావలంబన కలిగించే దిశగా ఆవాస నిర్వాహకులు అడుగులు వేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ప్రధాన వక్తగా పాల్గొన్న ఆర్ఎస్ఎస్ విభాగ్ సేవ ప్రముఖ్ ఆకు రాజేందర్ మాట్లాడుతూ సేవా భారతి ద్వారా దేశవ్యాప్తంగా 1,70,000 వివిధ రకాల సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంద న్నారు. ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన కుటుంబాలకు చేయూతనందించేందుకు సేవా భారతి వివిధ రకాల వృత్తి విద్య కోర్సులలో శిక్షణ ఇస్తుందన్నారు. సేవా భారతి నిర్వహించే కార్యక్రమాలకు సమాజంలోని ప్రతి ఒక్కరూ చేయూతనందించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో ఆర్ఎస్ఎస్ విభాగ్ సంఘచాలక్ డాక్టర్ భీమనాతిని శంకర్, సేవా భారతి అధ్యక్షులు ఎస్వీ సుబ్రహ్మణ్యం, విభాగ్ సేవ ప్రముఖ ఆకు రాజేందర్, కట్ట చంద్రశేఖర్, తహసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి, రవీందర్ రాజు, ఆవాస కార్య దర్శి మదన్ మోహన్ రావు, ఆవాస కమిటీ సభ్యులు అశోక్ రావు, సంపూర్ణ చారి, హరీష్, మధుకర్, వెంకటేశ్వరరావు, సత్యం జీ, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద బీమా చెక్కు పంపిణీ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల వెలమ సంక్షేమ మండలి ఆధ్వర్యంలో ప్రమాద బీమా చెక్కును ఇటీవల మృతి చెందిన సంఘ సభ్యుని కుటుంబ సభ్యులకు ఆదివారం అందజేశారు.ఇటీవల ప్రమాదవశాత్తు గొల్లపల్లె కు చెందిన ఏనుగు మనోజ్ రావు మరణించగా వారి కుటుంబ సభ్యులకు ప్రమాద బీమా 1 లక్ష రూపాయల చెక్కు ను వెలమ సంక్షేమ సంఘం సభ్యులు అందజేశారు.ఈ సందర్భంగా వెలమ సంక్షేమ సంఘం అధ్యక్ష కార్యదర్శులు సాగర్ రావు, వేణుగోపాల్ రావు మాట్లాడుతూ సంఘ సభ్యులకు ప్రమాదవశాత్తు ఏమైనా జరిగితే వారి కుటుంబ సభ్యులకు సంఘం అండగా ఉంటుంద న్నారు.ఈ కార్యక్రమంలో వెలమ సంక్షేమ మండలి ,జగిత్యాల అధ్యక్షులు అయిల్నేని సాగర్ రావు ,ప్రధాన కార్యదర్శి దన్నపునేని వేణు గోపాల్ రావు ,ఉపాధ్యక్షు లు బండారి దివాకర్ రావు, కోశాధికారి వెన్నమనేని కృష్ణ రావు ,సంఘటిత కార్యదర్శులు అయిల్నేని రవీందర్ రావు , ఇమ్మనేని ప్రశాంత్ రావు కార్యవ ర్గ సభ్యులు మేన్నేని సురేందర్ రావు , తాండ్ర అనిల్ రావు,యాచమనేని అజయ్ రావు, మెన్నేని ప్రవీణ్ రావు, కళకుంట్ల రాంప్రసాద్, మహిళ కమిటీ సభ్యులు అయిల్నేని శ్రీలత నేషనల్ ఇన్సూరెన్స్ డెవలప్మెంట్ ఆఫీసర్ గండ్ర రామేశ్వర్ రావు పాల్గొన్నారు.

## పల్లె పల్లెకు కాంగ్రెస్ జెండా

**సూర్య కొడిమ్యాల**



కొడిమ్యాల మండలం కొనాపూర్ గ్రామంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు పల్లె పల్లెకు కాంగ్రెస్ జెండా – సంబద్ధ వర్గాలకు తెలం గాణ ప్రజా ప్రభుత్వం అండ కార్యక్రమం మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలువేరి నారాయణ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పని చెయ్యాలని తెలిపారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లాలని సూచించారు కొనాపూర్ గ్రామ అభివృ ద్ధికోసం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రత్యేక చొరవ చూపెడుతున్నారని గత 10 సంవత్సరాలలో పూర్తి కానీ పనులను పూర్తి చేస్తున్నామని కొనాపూర్ రోడ్డు మరియు బ్రిడ్జి కోసం 6 కోట్ల రూపాయలు మంజూరితో పాటు విద్యు త్ కొరత దృష్టిలో ఉంచుకొని కొత్త సబ్ స్టేషన్ మంజూరీ జరిగిందని రాబోవు రోజుల్లో మరింత అభివృద్ధి చేపడుతాం అని తెలుపారు.ఈ కార్యక్ర మంలో ప్యాక్స్ ఛైర్మెన్ మెన్నేని రాజనర్సింగరావు, మాజీ డైరెక్టర్ గుడి మల్లి ఖార్జున్ రెడ్డి,వ్యవసాయ మార్కెట్ ఉపాధ్యక్షులు గడ్డం జీవన్ రెడ్డి నాయకు లు కాదారి మల్లేశం, గంగుల మల్లేశం,డైరెక్టర్ పాపిరెడ్డి,లక్ష్మి రాజం,గ్రామ శాఖ అధ్యక్షులు పులి రవీందర్, గుగులోతు వినోద్,గణేష్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తోకలశ్రవణ్,దుమాల నర్సయ్య, తైదల సంతోష్, విజ య్,దాసరి జీవన్,అల్లేశ్వరి గణేష్ చారి,గోల్కొండ రాజు, మహేష్, అంజ య్య,తిరుపతి,దుర్గయ్య,రాజ్య, రాజేశం, సోమ వెంకీ, రాజు, మధు, అనిల్, వినోద్ రెడ్డి, మంద శ్రీనివాస్,శ్రీకాంత్, శశి కుమార్, రాజు, ప్రసాద్, మధు, తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## స్లేట్ హైస్కూల్లో బోనాల పండుగ వేడుకలు

**సూర్య జగిత్యాల**




జగిత్యాల పట్టణం లోని మిషన్ కాం పౌండ్ లో గల స్లేట్ హైస్కూల్లో బోనాల పండుగ ను అత్యంత ఘనంగా నిర్వహిం చారు. ఈ వేడుకల్లో విద్యార్థిని విద్యార్థులతోపాటు ఉపాధ్యాయులు యాజ మాన్యం ఉత్సాహంగా పాల్గొన్నారు. చిన్నారుల దేవత వేషధారణ, పోతరాజు ల, పెద్దపులుల వేషధారణలు చూపరులను ఆకట్టుకున్నాయి పాఠశాల ప్రాం గణంలో సాంస్కృతిక సాంప్రదాయ వాతావరణం అలుముకుంది. బోనాల పండుగ భక్తి భావనను విద్యార్థుల్లో కలిగించారు. ఈ కార్యక్రమంలో భాగం గా ఆటపాటలు నృత్యాలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకునే విధంగా ఉన్నాయి. ఈ పండగ ద్వారా సాంప్రదాయ విలువలు పూర్వీకులు ఆచారా లను గుర్తుకు తెచ్చే విధంగా ప్రయత్నం చేశారు. ఈ ఘనమైన కార్యక్రమా న్ని పాఠశాల యాజమాన్యం అభినందించింది.

## ఉద్యోగులు, పెన్షనర్లకు రీయింబర్స్ మెంట్ తిప్పలు తీర్చాలి

- తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు వైద్య ఖర్చుల రీయింబర్స్ మెంట్ కోసం ఎదురు చూస్తూ తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని తెలంగాణ పెన్షనర్ల సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం అసోసియేషన్ కార్యాలయంలో జిల్లా స్థాయి పెన్షనర్ల సమావేశం జరిగింది.ఈ సందర్భంగా హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ దాదాపు 20 వేల అప్లికేషన్లు వివిధ దశల్లో పెండింగ్ లో ఉండగా, రూ.250 కోట్ల మేర బకాయిలు చెల్లించాల్సి ఉన్నదని, నిబం ధనల ప్రకారం ఉద్యోగులకు రూ.3 లక్షలు, పెన్షనర్లకు రూ.2 లక్షల వరకు వైద్య ఖర్చులు డీఎంఈ ఆమోదంతో తిరిగి చెల్లించాల్సి ఉండగా ఏడాదికి పైగా సమయం తీసుకోవడం తో క్యాన్సర్, కిడ్నీ వంటి దీర్ఘకాలిక వ్యాధుల తో బా ధపడుతున్న వారు మరింత కష్టాలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభు త్వం స్పందించి, మెడికల్ రీయింబర్స్ మెంట్ అప్లికేషన్లను త్వరగా పరిష్కరించి బకాయిలను క్లియర్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్, అసోసి యేట్ అధ్యక్షుడు పి.సి.హన్మంత రెడ్డి, కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షులు వెల్మల ప్రకాష్ రావు, ఎం.డి.యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యద ర్శులు పి.అశోక్ రావు,కె.సత్యనారాయణ, కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివా నందం,మెట్ పల్లి అధ్యక్షుడు వి.ప్రభాకర్ రావు,ధర్మపురి అధ్యక్షుడు కండ్లే గంగాధర్,దేవేందర్ రావు, ఉప్పుగల్ల మురళీధర్, నారాయణ, కరుణ, విజయలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో ప్రత్యేక పల్లకి సేవ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో ఆది వారం ప్రత్యేక పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ఆదివారం హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానునికి అంకితమైన పవిత్రమైన రోజు. ఈ రోజు సూర్యదేవుని ఆరాధి ంచడం వల్ల ఆరోగ్యము, ఆయుష్మాంభవం, విజయం, ధనం, మరియు ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది అన్నారు. తదియ పర్వదినం పురస్కరి ంచుకొని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగ వానుకి, ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించడం జరిగినద న్నారు. ఈ కార్యక్రమములో ఫౌండర్ & ఛైర్మెన్ వడ్ల గట్ట రాజన్న, ఆర్గనైసింగ్ సెక్రటరీ వొద్నాల శ్రీనివాస, ధర్మకర్త భారతాల రాజసాగర్ శ్రీధర్, పెద్ది శ్రీనివాస్, సత్యనారాయణ, ప్రవీణ్, రమేష్, అర్చకులు శ్రీశాంత్, నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

## బి ఆర్ఎస్ పార్టీకి సమిష్టిగా కృషి చేయాలి

**సూర్య ఎండపల్లి**



మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేర కు ఎండపల్లి మండలం ఉండెడ గ్రామం లో భారాస పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఆదివారం ఉండడా గ్రామంలో భారాస పార్టీ విస్తృతస్థాయి సమావేశం లో మండల పార్టీ బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాలలో విఫలమైందని వారు మాట్లాడుతు అలాగే బిఆర్ఎస్ ప్రభు త్వంలో కెసిఆర్ పాలనలో కొప్పుల ఈశ్వర్ మంత్రిగా ఉన్నప్పుడు ఎన్నో అభివృద్ధి పనులు సంక్షేమ పథకాలు అందాయని ఈ పథకాలని వివరిస్తూ గడప గడపకు వెళ్లి అభివృద్ధి పనులను సంక్షేమ పథకాలను అందరికీ తెలియజేస్తూ అందరూ సంఘటితంగా ఐకమత్యంగా ఉంటూ రానున్న ఎన్నికల్లో విజయకేతనం ఎగరవేయడానికి మీరంతా సన్నద్ధులు కావాల్సిం దిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు గాజుల మల్లేశం, మారం జలంధర్ రెడ్డి, రామడుగు రాజేష్, పల్లె వెంకటేష్ యాదవ్, ఎండి రియాజ్ మేకల రాజేశం, ముక్తి చందు ఉప్పు రాజయ్య, ఉండద గ్రామ శాఖ అధ్యక్షులు గంధం తిరుపతి ,సుధగొని శ్రీనివాస్, గంధం రవి చొప్పదండి లక్ష్మణ్, గంధం అంకుల్ ,విలాసాగరం శ్రీనివాస్, ఆవుల మల్లేష్ పోతు తిరుపతి, చిలుక రాకేష్ ,పోతు కాంతయ్య చొప్పదండి శంకరయ్య పాల్గొన్నారు.



## ఇంగ్లీష్ విద్యలో ప్రాథమిక దశ నుంచే ప్రోత్సాహం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా ఇంగ్లీషు నేర్చుకోవడం , మాట్లాడ డం ఎంతో అవసరమని విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే ఆంగ్ల విద్యపై పట్టు దల పెరిగేలా తల్లిదండ్రులు ఉపాధ్యాయులు కృషి చేయాలని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ జగిత్యాల బ్రాంచ్ 1 ప్రిన్సిపల్ డాక్టర్ సచిన్ అన్నారు. విద్యా ర్థుల్లో ఆంగ్ల విద్య నైపుణ్యాలను పెంపొందించడం కోసం ఆదివారం విద్యా ర్థులకు స్పెల్ బి కార్యక్రమం కింద ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని తమ ఆంగ్ల విద్య నైపుణ్యాలను ప్రదర్శించి ఉపాధ్యాయుల తల్లిదండ్రుల ప్రశంసలను పొందా రు . ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు నిర్వహించిన స్పెల్ బి ప్రత్యేక ఆంగ్ల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు తల్లిదండ్రుల ఆధ్వర్యంలో ప్రశంసా పత్రాలను అందజేశారు. విద్యార్థుల మానసిక అభివృద్ధికి ఇలాంటి పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయని పలువురు అభిప్రాయపడ్డారు.

# నిరంకుశ పాలనపై విరుచుకుపడ్డ కవితాగ్ని దాశరది

**- మాజీ మంత్రి ఎమ్మెల్యే గంగుల కమలాకర్**

**సూర్య కరీంనగర్**



తెలంగాణ రచయితల సంఘం కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఫిలిం భవన్ లో జరిగిన దాశరథి శతజయంతి సదస్సుకు కరీంనగర్ ఎమ్మెల్యే మాజీ మంత్రి గంగుల కమలాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ అంతా ఎత్తుకు ఎదిగిన కవి దాశరథి అని ఆయన ఏ ఒక్కరి సొత్తు కాదని తెలంగాణ రాష్ట్రానికి అసలు సిసలైన సాహిత్య ఆస్తి దాశరథి అని అన్నారు. నిరంకుశ నిజాం పాలనపై విరుచుకు పడిన కవితా శతఘ్ని దాశరథి. తెలంగాణ ఆత్మగౌరవ కేతనాన్ని ఎగురవేయాల్సిన ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి కార్యక్రమాలు చేయకుండా దాశరథిని విస్మరించిందని దాశరథి శతజయంతిని ప్రభుత్వపరంగా సంవత్సరం అంతా నిర్వహిస్తూ ఉత్సవాలు చేయాలని దాశరథి పురస్కారాన్ని వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. దాశరథి శతజయంతి సదస్సును ఘనంగా నిర్వహిస్తున్న సంస్థ అధ్యక్షుడు కొత్త అనిల్ కుమార్ అతని కార్యవర్గాన్ని అభినందించారు. అనిల్ స్ఫూర్తితో సాహిత్య సంస్థలు సాహితీవేత్తలు కవులు రచయితలు మరుగున పడ్డ మన తెలంగాణ కవులను మరొక్కసారి స్మృతిలోకి తెచ్చుకొని వారి కవిత్వ వారసత్వాన్ని సమసమాజ దృక్పథాన్ని భావితరాలకు అందించాలని సూచించారు. అనంతరం దాశరథి జీవితం సాహిత్యం పై డాక్టర్ గన్నమరాజు గిరిజా మనోహర్ బాబు, దాశరథి సినిమా సాహిత్యం పై నిజాం కాలేజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ తిరునగరి శరత్ చంద్ర విస్తృత ఉపన్యాసాలు చేశారు. అతిథులుగా హాజరైన ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ గండ్ర లక్ష్మణరావు, విశ్రాంత ప్రాచార్యులు అన్నాడు గజేందర్ రెడ్డి, సంస్కృత తెలుగు పండితుడు దాశరథితో బంధుత్వం ఉన్న డి రాజా రామ్మోహన్, జాతీయ సాహిత్య పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాజుల రవీందర్ మాట్లాడారు. అంతకుముందు దాశరథి సాహిత్యం పై కవితలు పద్యాలు రాసిన కవులు రచయితలను ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు శాలువాలతో ఎమ్మెల్యే గంగుల కమలాకర్ సన్మానించారు. సంస్థ అధ్యక్షుడు కొత్త అనిల్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కార్యదర్శి దొమ్మాటి శంకర్ ప్రసాద్, సంస్థ బాధ్యులు కాందూరి వెంకటేశ్వర్లు నీలగిరి అనిత చిందం సునీత బొమ్మకంటి కిషన్ తదితరులు పాల్గొన్నారు

# నాడు నేడు ఏనాడైనా ఇందిరమ్మ ఇండ్లు చారిత్రాత్మకం

**- మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి**

**సూర్య చొప్పదండి**



పల్లె పల్లెకు కాంగ్రెస్ జెండా - సబ్బండ వర్గాలకు ప్రజా ప్రభుత్వ అండ కార్యక్రమంలో భాగంగా మండలంలోని వెదురుగట్ట గ్రామంలో గ్రామ ఇంచార్జి కొట్టె అశోక్ గ్రామశాఖ అధ్యక్షులు మారం శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఇంటింటి ప్రచారంలో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి, ఎమ్మెల్యే నిధులతో నిర్మిస్తున్న 5 లక్షల రూపాయల డ్రైనేజీ పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు మాట్లాడుతూ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించడంతో పాటు అభివృద్ధిని వేగవంతం చేస్తున్నామన్నారు. చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం తనదైన శైలిలో సుపరిపాలన అందిస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే సహకారంతో వెదురుగట్ట గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామని స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ కొత్తూరు మహేష్, వైస్ చైర్మన్ మునిగాల రాజేంర్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పురం రాజేశం, మార్కెట్ డైరెక్టర్ చిలుక సంజీవ్, అడ్డగుంట శంకరయ్య, చిలుక చంద్రయ్య, నల్లాల సాంబయ్య, గొల్లపల్లి స్రవంతి, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, ఆత్మ చైర్మన్ గుర్రం రాజేందర్ రెడ్డి, నాయకులు పెరుమాండ్ల గంగయ్య గౌడ్, తాళ్ళపెల్లి శ్రీనివాస్ గౌడ్, ముద్దసాని రంగన్న, మునిగాల చందు, మావురపు రాములు, గుర్రం రమేష్ గౌడ్, అనుమల్ల సత్యం, గాజంగి రాములు, చుప్ప శ్రీనివాస్, పెరుమాండ్ల రవి, పత్తిపాక నరేశ్, ఆకుల సురేష్, సత్తు శ్రీనివాస్, కనుమల్ల రాజశేఖర్, బండారి అఖిల్, కళ్యాణపు శ్రీనివాస్, పెద్ది రాజేందర్, పెద్ది శ్రీనివాస్, కొలపురి శ్రీకాంత్, కొట్టె చందు, అనంతుల శంకర్, దాసరి కొమురయ్య, భూత్కరి లచ్చయ్య, అమెరిశెట్టి రామయ్య, మారం రవి, పంబాల రవి, ఆకుల లింగయ్య, అడ్డగుంట రాజయ్య, నర్సింగోజు ఉపేందర్, గొల్లపల్లి శంకరయ్య, గర్షకుర్తి శంకరయ్య, తొడుపునూరి శ్రీనివాస్, చిలుక బాలయ్య, తమ్మనవేని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసి రిటైర్డ్ కార్మికుల సంఘం గౌరవ అధ్యక్షులుగా ప్రణవ్ బాబు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ డివిజన్ తెలంగాణ ఆర్టీసి రిటైర్డ్ ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షులుగా వొడితల ప్రణవ్ బాబును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాజయ్య తెలిపారు. ఆదివారం హుజురాబాద్‌లో జరిగిన సమావేశంలో ఈ ఎన్నికలు జరిగాయి. వర్కింగ్ ప్రెసిడెంట్ గా వేల్పుల ప్రభాకర్, అధ్యక్షుడిగా మార్త రవీందర్, ఉపాధ్యక్షులుగా ఈవిఆర్ నర్సయ్య, వివిఆర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పేరాల లక్ష్మణ రావు, సహాయ కారదర్శిగా గోలి ఉపేందర్, పోరెడ్డి సమ్మిరెడ్డి, సంయుక్త కార్యదర్శిగా సిహెచ్ ఆగయ్య, బి. మల్లయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా బి. రాజమౌళి, ప్రచార కార్యదర్శిగా ఎం. రాజమౌళి, కోశాధికారిగా ఏ. బాబు రెడ్డి, కమిటి సభ్యులుగా పుల్ల ఏసోబు, ఏ. స్వామి, డివై గౌడ్, ఎస్. ప్రభాకర్, కే. కొమురయ్య, ఎండి. సర్దార్, కొంపల్లి వెంకట్ రెడ్డి,రావుల రఘుపతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# ఏసీపీ మాధవిని పరామర్శించిన మంత్రి శ్రీధర్ బాబు

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ నగరంలో ఎసిపి మాధవిని తన నివాసంలో మంత్రి శ్రీధర్ బాబు పరామర్శించారు. ఇటీవల ఎసిపి మాధవి భర్త కరీంనగర్ పిటిసి ప్రిన్సిపల్, డీఎస్పీ మహేష్ గుండెపోటుతో మృతి చెందారు. మహేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మంత్రి శ్రీధర్ బాబుతో పాటు కరీంనగర్ సుడ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డితో పాటు మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ ఉన్నారు.

# నేడు హుజురాబాద్ లో జాబ్ మేళా

**సూర్య, హుజురాబాద్**

ఈనెల 21వ తేది సోమవారం హుజురాబాద్ పట్టణంలోని సిటీ సెంట్రల్ ఫంక్షన్ హాల్ లో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తెలిపారు. అర్హత, ఆసక్తి ఉన్న నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన యువతి, యువకులు హాజరై ఉద్యోగ అవకాశాలు పొందాలని అన్నారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం వరకు జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని, 70 కంపెనీలు హాజరవుతాయని, 3000 మందికి ఉద్యోగాలు లభిస్తాయని ఆయన తెలిపారు.

# అల్ఫోర్స్ "సంస్కృతి" వేడుకలు అంబరాన్ని అంటిన వేళ

**- విద్యతోపాటు వినోదం కూడా అవసరం డా. నరేందర్ రెడ్డి**

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ జిల్లా కొత్తపల్లిలోని అల్ఫోర్స్ బాలికల జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో "సంస్కృతి" సాంస్కృతిక వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. స్థానిక రేకుర్తిలోని ఓ ప్రైవేట్ వేడుక మందిరంలో జరిగిన ఈ కార్యక్రమానికి అల్ఫోర్స్అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వారు చదువుల తల్లి సరస్వతి విగ్రహానికి పూజ నిర్వహించి, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ – చదువుతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల్లో ఒత్తిడి తగ్గించడమే కాకుండా విజయాల పట్ల ఆసక్తిని పెంపొందిస్తాయన్నారు. అలాంటి వినోదాత్మక అంశాల ద్వారా మన సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు కూడా తోడ్పడతామని తెలిపారు. ఈ సందర్భంగా ఐఐటి, ఎన్ఐటి, ఐఐఐటి, ఎయిమ్స్ లాంటి ప్రతిష్టాత్మక సంస్థల్లో సీట్లు సాధించిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు. అలాగే అత్యుత్తమ ప్రదర్శన కలిగిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న ఫోన్‌ను బాధితుడికి అప్పగించిన పోలీసులు

**సూర్య కరీంనగర్**



వావిలాలపల్లికి చెందిన కె.అంజనేయులు తేది 27-05-2025న ఆరేపల్లి వద్ద తన మొబైల్ ఫోన్ను పోగొట్టుకుని కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. రూరల్ పోలీసు సిబ్బంది CEIR టెక్నాలజీ ద్వారా ఫోన్‌ను జగిత్యాలలో గుర్తించి, ట్రేస్ చేసి, ఆదివారం రూరల్ సీఐ ఏ.నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో బాధితుడికి అప్పగించారు. ఫోన్‌ను ట్రేస్ చేయడంలో కీలక పాత్ర పోషించిన కానిస్టేబుల్ విశ్వతేజ్ను సీఐ ప్రత్యేకంగా అభినందించారు.

# విద్యోదయ పాఠశాలలో ఘనంగా బోనాల వేడుకలు

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట పట్టణంలోని విద్యోదయ పాఠశాలలో ఆదివారం బోనాల వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఇందులో పాల్గొన్న డైరెక్టర్ ఏబూసి మహాలక్ష్మి మాట్లాడుతూ మన సంస్కృతి సాంప్రదాయాలను విద్యార్థులకు తెలియజేయడానికి కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. బోనాల పండుగను ఆషాఢ మాసంలో ప్రారంభించి శ్రావణమాసం వరకు జరుపుకుంటారని సమృద్ధిగా వర్షాలు కురిసి పాడి పంటలు ఆయురారోగ్యాలు కలిగి ఉండాలని ఆకాంక్షిస్తూ అమ్మవారిని మొక్కుకుంటారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు బోనాల వేడుకల్లో సాంప్రదాయ దుస్తులను ధరించి 9 అవతారాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# టాంసా ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యవర్గ సమావేశం విజయవంతం

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ టీఎన్జీవోస్ భవన్‌లో తెలంగాణ వ్యవసాయ శాఖ మినిస్ట్రియల్ స్టాఫ్ అసోసియేషన్ (TAMSA) ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించబడింది. సమావేశంలో TAMSA కేంద్ర అధ్యక్షుడు శ్రీహరి, సెక్రటరీ అరుణ్‌కుమార్, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి, సెక్రటరీ సంగం లక్ష్మణ్ రావు, టాంసా జిల్లా అధ్యక్షుడు హరికృష్ణ, సెక్రటరీ లవ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ఉద్యోగుల సమస్యలపై గతంలో జరిగిన అన్యాయాల్ని గుర్తు చేస్తూ, ప్రస్తుత ప్రభుత్వం ఉద్యోగుల పక్షాన పలు సానుకూల నిర్ణయాలు తీసుకుంటోందని ప్రశంసించారు. వివిధ విభాగాల్లో క్యాడర్ స్ట్రెంత్ పెంచడాన్ని ఆయన అభినందించారు.

# కనీస మౌలిక వసతుల కల్పన ప్రభుత్వ ధ్యేయం

## - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

### - హన్మాజీపేట నక్కవాగుపై, మర్రిపల్లిల్లో నూతన బ్రిడ్జిలను ప్రారంభించిన ప్రభుత్వ విప్

**సూర్య, వేములవాడ**



ప్రజలకు కనీస మౌలిక వసతుల కల్పన రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. ఆదివారం వేములవాడ రూరల్ మండలం హన్మాజీపేట నక్క వాగుపై 11.55 కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మించిన హై లెవల్ బ్రిడ్జి, కోరుట్ల వేములవాడ ప్రధాన రహదారిపై నిర్మించిన మర్రిపల్లి బ్రిడ్జిలను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. వారు మాట్లాడుతూ వేములవాడ నియోజకవర పరిధిలో గతంలో అనేక సమస్యలపై రాజీలేని పోరాటం చేశామని, నేడూ ఎమ్మెల్యేగా గెలిచాక ఆ సమస్యలను పరిష్కారం చేసుకుంటూ ముందుకు పోతున్నామన్నారు. నక్క వాగుపై, మర్రిపల్లిలో బ్రిడ్జి నిర్మాణం వేములవాడ రాజన్న ఆలయ పట్టణ అభివృద్ధిపై, కలికోట సూరమ్మ చెరువు రిజర్వాయర్ నిర్మాణం కోసం ఇలా గత పది సంవత్సరాలగ పడవు పడ్డా పనులను నేడూ మీ బిడ్డా ఒక్కొక్కటిగా పూర్తి చేస్తున్నాడని తెలిపారు. గత వర్షాకాలంలో ఇదే వాగు గుండా ప్రజలు పడుతున్న ఇబ్బందులను గమనించి మళ్లీ వర్షాకాలంలోపు బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయాలని సంబంధిత అధికారులతో మాట్లాడి అనాడు ఇచ్చిన మాట ప్రకారం నేడు బ్రిడ్జిని ప్రజలకు అంకితం చేయడం జరిగిందని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల వ్యవధిలో రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు, మహిళలకు ఆర్టిసి బస్సులో ఉచిత బస్సు ప్రయాణం పథకాలను ప్రారంభించామని అన్నారు. ఆరోగ్య శ్రీ, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాలను కొనసాగిస్తూ అదనంగా పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. గత పాలకులు ఎమ్మెల్యే పదవిని హోదాకు చిహ్నంగా వాడుకుంటే ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తాము మాత్రం ప్రజాసేవలో అభివృద్ధిలో చిహ్నంగా వాడుకుంటున్నామని ఆయన వ్యాఖ్యానించారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వం అమలు చేసే ప్రతిష్టాత్మక పథకాల్లో ప్రతీ గ్రామానికి పెద్దపీట వేస్తామని తెలిపారు.



# రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలపై ఇక పోరాటాలకు సిద్ధం

### -రాష్ట్రంలో ఉచితంగా బస్సు సౌకర్యం కల్పించాలి -కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ లు రద్దు చేయాలి -ప్రజా సమస్యలపై పాత్రికేయులు దృష్టి సారించాలి -ఐజేయు జాతీయ కౌన్సిల్ సభ్యులు నగునూరి

**సూర్య సెంటినరీ కాలనీ**



రాష్ట్రంలో ఇక జర్నలిస్టుల సమస్యలపై ఇక పోరాటాలకు సిద్ధంగా ఉండాలని ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జాతీయ కౌన్సిల్ సభ్యులు నగునూరి శేఖర్ పిలుపునిచ్చారు. రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని సాయిరాం గార్డెన్‌లో ఆదివారం ఐజెయు అనుబంధ తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్(టిడబ్ల్యూజెయు) పెద్దపల్లి జిల్లా ప్రథమ కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు మల్లావజ్జుల వంశీవిద్యానంద్ ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్య అతిథిగా జాతీయ కౌన్సిల్ సభ్యులు నగునూరి శేఖర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి స్థలాల సమస్యల పరిష్కరించడంలో ప్రభుత్వం చొరవ చూపడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ప్రభుత్వం దీనిపై ప్రత్యేక జీవో అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. అక్రిడేషన్ కార్డుల పై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ప్రజా సమస్యలపై పాత్రికేయులు దృష్టి సారించాలని అన్నారు. ఈ సందర్భంగా పలు తీర్మానాలు చేశారు. ఇంటి స్థలాల కోసం కార్యాచరణ కోసం ఎమ్మెల్యేలకు, కలెక్టర్ కు వినతి పత్రాలు అందజేయాలని, ప్రభుత్వ అక్రిడేషన్ కార్డుల మంజూరు కు జీవో వెంటనే విడుదల చేయాలని, ప్రభుత్వం టోల్ గేట్ వద్ద ఉచిత వాహన పాస్ ను కేటాయించాలని, రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించినట్లు జర్నలిస్ట్ లకు రాష్ట్ర వ్యాప్తంగా బస్సు సౌకర్యం కల్పించాలని, ప్రైవేట్ పాఠశాలలో ఫీజుల పై రాయితీ అయ్యేలా జీవో విడుదల చేయాలనీ, కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలనీ, ప్రెస్ క్లబ్ లు లేని చోట ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని, పెద్దపల్లి జిల్లా కేంద్రంలో యూనియన్ భవన నిర్మాణానికి స్థల సేకరణ కు వినతి పత్రాలు అందించాలని, తదితర డిమాండ్ల పరిష్కారం పై తీర్మానం చేయడం జరి గింది. అనంతరం రామగిరి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన జిల్లా సమావేశం విజయవంతం చేసినందుకు రాష్ట్ర, జిల్లా నాయకులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఐజెయు జాతీయ కౌన్సిల్ సభ్యులు నగునూరి శేఖర్, టిడబ్ల్యూజెయు పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మల్లావజ్జుల వంశీవిద్యానం ద్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్ర సంపత్ కుమార్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కోల లక్ష్మణ్, రాష్ట్ర మప్సిల్ సభ్యులు సామల హరికృష్ణ, రాష్ట్ర సభ్యులు టికె.శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణదాసు అశోక్, కోశాధికారి తగరం రాజు లను ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు పొన్నం శ్రీనివాస్, జిల్లా సహాయకార్యదర్శిలు జ్యోతుల ప్రవీణ్, జబ్బర్ ఖాన్, ఈసీ మెంబర్లు చింతం కిరణ్ కుమార్, గాదె బాలు, గసిగంటి రవీందర్, మల్యాల రమేష్, పాత్రికేయులు పివీరావు, బండ సాయి శంకర్, కాపర్తి వెంకటేష్, చిలుక సురేష్, పోలు మధు, సూత్రం శ్రీధర్, నల్లూరి లింగయ్య, మల్యాల రమేష్, ఉట్ల తిరుపతి రెడ్డి, ఏకు రవీందర్, దాసరి భరత్, సిద్ధం ప్రదీప్, గాజు రఘుపతి, ఇండ్ల అవినాష్, తదితరులు పాల్గొన్నారు.



## మెడికల్ షాప్ చోరీ కేసు ఛేధించిన పోలీసులు

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఈనెల 16వ తేదీన (16.07.2025) గౌతమ్ మెడికల్ షాప్‌లో జరిగిన చోరీ కేసును పోలీసులు ఛేదించారు. ఈ చోరీలో సుమారు 3000 రూపాయల నగదు, ఒక సెల్ ఫోన్ అపహరణకు గురయ్యాయి. దర్యాప్తు చేపట్టిన పోలీసులు, హౌసింగ్ బోర్డ్ కాలనీలో అద్దెకు ఉంటున్న పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి చెందిన సబ్బీర్ ఆలం ఏ అజ్మల్ హుస్సేన్ ఏ సకీర్ ను గుర్తించారు. గతంలో సిద్దిపేటలో ఒక హెూటల్‌లో పనిచేసినప్పుడు ఇతనికి పరిచయమైన బీహార్ రాష్ట్రానికి చెందిన Md. రిజ్వాన్ ఆలం, మహమ్మద్ ఫర్హాన్ ఆలం లను పిలిపించుకొని వారితో కలిసి ఈ దొంగతనం చేసినట్లు విచారణలో తేలింది. నిందితులు గతంలో కూడా రాత్రిపూట జరిగిన దొంగతనం కేసుల్లో నిందితులుగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ముగ్గురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు పోలీసులు పేర్కొన్నారు. ఈ కేసును త్వరితగతిన ఛేదించి దొంగలను పట్టుకున్న ఎస్సై బి. జగదీశ్వర్ , క్రైమ్ పార్టీ కానిస్టేబుళ్లు సాయి నేత్ర, ప్రశాంత్ లను ఇన్‌స్పెక్టర్ అభినందించారు.




## సేంద్రియ ఎరువుల వాడకంపై రైతులు దృష్టి సారించాలి

### -పర్యావరణ పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు చక్రధరరెడ్డి..

**01 సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



రాష్ట్రంలో ప్లాస్టిక్ వినియోగం పెరిగిందని, దీనివలన పర్యావరణ సమతుల్యత దెబ్బతిని ప్రజలు వ్యాధుల బారిన పడి ప్రాణాలు పోగొట్టుకోవడం బాధాకరమని బిజెపి పర్యావరణ పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు జంగ చక్రధరరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు ఆదివారం పెద్దపల్లి మునిసిపల్ పరిధిలోని 32వ వార్డులో మొక్కలు నాటిన చక్రధరరెడ్డి అనంతరం మాట్లాడుతూ, పంటల పెంపకంలో రసాయన ఎరువుల వినియోగం తగ్గించి, సేంద్రియ ఎరువులపై రైతులు దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. రైతులకు విషపూరితమైన రసాయనాలు, కల్తీ విత్తనాలు సరఫరా చేసే వ్యాపారవేత్తలను కట్టడి చేయడంలో, వారిని శిక్షించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆరోపించారు. పర్యావరణాన్ని కాపడటంలో భాగంగా ప్రతీ ఒక్కరు ఒక మొక్కను పెట్టి పెంచి పెద్దచేయాలని కోరారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ సారధ్యంలో దేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడుతోందని, ఆర్థికంగా సూపర పవరుగా ఎదుగుతోందని సంతోషం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ హయాములో దేశానికి కావాల్సిన సామాగ్రిని ఇతర దేశాల నుండి దిగుమతి చేసుకోవడం జరిగిందని, ప్రస్తుతం భారత ప్రభుత్వం చేపడుతున్న పకడ్బందీ ప్రణాళికల వల్ల ప్రపంచదేశాలకు సామాగ్రిని ఎగుమతి చేసే స్థాయికి ఎదిగామని పేర్కొన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో అవినీతి కాంగ్రేసుకు బుద్ధి చెప్పి, సుపరిపాలన అందించే బిజెపి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని చక్రధరరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మోదీ ప్రోగ్రాం జిల్లా కన్వీనర్ పల్లె సదానందం, జిల్లా నాయకులు మౌటం నర్సింగం, పర్యావరణ కమిటీ పెద్దపల్లి మున్సిపల్ కన్వీనర్ మెరుగు రవీంద,ర్ గణవేన రాజేందర్, ముత్యాల సంతోష్, కాసనగొట్టు విజయ్, రాజం కొమురయ్య, భూతగడ్డ నరేష్, భూతగడ్డ సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పోతులూరి వీర బ్రహ్మంగారి కాలజ్ఞానంపై ఆడియో రిలీజ్

**సూర్య మానకొండూర్**



మానకొండూరు మండలం ముంజంపల్లి గ్రామంలోని ఓ ఫంక్షన్ హాల్ లో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కాలజ్ఞానం పై పోస్ట్ రావిష్కరణ తోపాటు ఆడియో రిలీజ్ చేశారు. మానకొండూరు మండలం విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు నందగిరి బలరాం కాయితోజు పవన్ ఆధ్వర్యంలో ఆదివారం శ్రీ వీరబ్రహ్మం గారి కాలజ్ఞానం విధానం గురించి పోస్టర్ ఆవిష్కరణతో పాటు బ్రహ్మంగారి గాన సుధ ఆడియో రిలీజ్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన శ్రీ శ్రీ శ్రీ కాంత్తేంద్రస్వామి చేతుల మీదుగా జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ కే.ఎస్.ఆర్ పవన్ క్రియేషన్స్ ఆధ్వర్యంలో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి జీవిత చరిత్ర పై ఆడియోను రిలీజ్ చేయడం సంతోషిదాయకమన్నారు. ప్రజలందరూ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి జీవిత చరిత్రను తెలుసుకునుటకు ఈ ఆడియో ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు మదన్మోహన్ చారి, కొత్తపల్లి బ్రహ్మచారి సీనియర్ నాయకులు గుగ్గిల రమేష్, పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షులు రామోజీ రవీంద్ర చారి, విశ్వబ్రాహ్మణ సంఘం కో కన్వీనర్ మియాపురం లక్ష్మణ చారి, స్వర్ణకార సంఘం సభ్యులు కందుకూరి శ్రీనివాస్, మంగళ సత్యము, గద్దె జగదీశ్వర చారి, నందగిరి రమేష్, ఆంజనేయులు, వనపర్తి వీరబ్రహ్మం, నందగిరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

## ఏసిపి మాధవి కుటుంబానికి ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పరామర్శ

**సూర్య, హుజురాబాద్**



ఇటీవల అనారోగ్యంతో హుజురాబాద్ ఏసిపి వాసంశెట్టి మాధవి భర్త జీదుల మహేష్ బాబు మృతి చెందడంతో ఆదివారం ఏసిపి మాధవిని, వారి కుటుంబాన్ని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సందర్శించి పరామర్శించారు. మహేష్ మృతికి గల కారణాలు అడిగి తెలుసుకుని ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట పలువురు బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు...

## - కొత్త రేషన్ కార్డులు పంపిణి ప్రారంభించిన కేకే మహేందర్ రెడ్డి

సూర్య, గంభీరావుపేట

అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి అన్నారు. గంభీరావుపేట మండల కేంద్రంలోని గాయత్రి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి తహసిల్దార్ మారుతీ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హమీద్ స్థానిక నాయకులతో కలిసి లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కేకే మాట్లాడుతూ దేశంలో సన్నబియ్యం పంపిణీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుం దన్నారు. మండలంలో అర్హులైన పేదవారికి ఆహార భద్రత కల్పించి ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. రైతులకు ఏకకాలంలో రూ. 2 లక్షల రుణమాఫీ చేశామని, రైతు భరోసా 9రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతు ఖాతాలో జమచేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజు గౌడ్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కొమిరెశెట్టి తిరుపతి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్ష హన్మాండ్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి మూల రామచంద్ర రెడ్డి, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం నూతన కేంద్ర కమిటీ ఎన్నిక

- అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా గోల్ల రమేష్, భూక్యా కృష్ణమూర్తి

సూర్య, సెంటినరీ కాలనీ






సింగరేణి సంస్థ భూపాలపల్లి ఏరియాలో సింగరేణి గిరిజన ఉద్యోగుల సంఘం జనరల్ బాడీ సమావేశం నిర్వహించి నూతన కేంద్ర కమిటీ ని ఎన్నుకున్నారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా గోల్ల రమేష్, ప్రధాన కార్యదర్శిగా భూక్యా కృష్ణమూర్తి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కొత్తగూడెం ఏరియా వర్కింగ్ ప్రెసిడెంట్ గా సాయి పవన్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ వాంకు డోత్ శివ, డిప్యూటీ జనరల్ సెక్రటరీగా బొర్రా రాంబాబు, భూపాలపల్లి ఏరియా ఉపాధ్యక్షులుగా ఇస్లావత్ దిలీప్ కుమార్ , శ్రీరాంపూర్ ఏరియా అంబి రాజు, ఆర్జీ-1 ఏరియా బాలు నాయక్, కొత్తగూడెం ఏరియా కరుణాకర్, భూపాలపల్లి ఏరియా ఆర్గనైజింగ్ సెక్రటరీలు నాగేశ్వర నాయక్, మణుగూరు ఏరియా బి.భీమా, ఆర్జీ-1 ఏరియా బానోత్ తిరుపతి, మందమర్రి ఏరియా జాయింట్ సెక్రటరీలుగా ఇరువ కృష్ణ, కొత్తగూడెం ఏరియా బానోత్ చంద్రశేఖర్, ఆర్జీ-2 ఏరియా కిరణ్, ఆర్జీ-1 ఏరియా జరుపుల ప్రేమ్ లాల్, మందమర్రి ఏరియా ట్రెజరర్గా ప్రశాంత్, భూపా లపల్లి ఏరియా జాయింట్ ట్రెజరర్గా ఏ.చంద్రయ్యలను ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా భూపాలపల్లి ఏరియా లైజన్ ఆఫీసర్ కల్తీ రమేష్ వ్యవహరించారు. ఎన్నిక కాబడిన వారు ఈ పదవుల్లో 3 సంవత్సరాలు పదవిలో కొనసాగుతారు. ఈ కమిటీ సింగరేణి లోని గిరిజన ఉద్యోగులకు రాజ్యాంగ బద్ధంగా రావాల్సిన హక్కుల సాధనకై పాటుపడతారని సింగరేణి గిరిజన ఉద్యోగుల సంఘం నూతన రాష్ట్ర అధ్యక్షుడు గోల్ల రమేష్ తెలియజేశారు.

## గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న సిఎం రేవంత్ రెడ్డి

సూర్య, ఎలిగేడు



రాష్ట్రంలో గ్రామీణ క్రీడాకారులను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రోత్సహిస్తున్నారని ఎలిగేడు మండల తాజా మాజీ వైస్ ఎంపీపీ బుర్ర వీరస్వామి గౌడ్ అన్నారు.ఆదివారం అంతర్జాతీయ చదరంగం దినోత్సవ సందర్భంగా ఎలిగేడు గ్రామానికి చెందిన ఎస్ జి ఎఫ్ నేషనల్ చదరంగం క్రీడాకారుడు తాటిపల్లి విశాల్, అండర్ 13 క్రీడాకారుడు కేశెట్టి రిషి రాజ్ ను ఆయన కార్యాలయంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో చదరంగం క్రీడాకారులు ఉండడం గర్వకారణం అని అన్నారు.చదరంగంతో మేధాశక్తితో పాటు ఏకాగ్రత వారు జీవితంలో ఎంచుకున్న గమ్యాన్ని సులువుగా చేరుకుంటారని చదరంగం క్రీడాకారులకు తన వంతు సహకారం అందిస్తానని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ధర్మారం మార్కెట్ కమిటీ మాజీ సభ్యులు కేశెట్టి రాఘవేంద్ర ఎలిగేడు గ్రామపంచాయతీ మాజీ వార్డ్ సభ్యులు తాటి పెల్లి సతీష్ బాబు . కవ్వంపల్లి శ్రీనివాస్(బంగ్లా)పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షులు ఐట్ల శ్రీనివాస్ కిక్కర్ల చందు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిజానికి నైతిక దిక్సూచి మల్లావజ్జుల వంశీవిద్యానంద్

- సివిల్ సొసైటీ ఫోరం కార్యవర్గ సభ్యులు

సూర్య, సెంటినరీ కాలనీ



జర్నలిజానికి నైతిక దిక్సూచి మల్లావజ్జుల వంశీవిద్యానంద్ అని సివిల్ సొసైటీ ఫోరం (సీఎస్ఎఫ్) కార్యవర్గ సభ్యులు ముచ్చకుర్తి చంద్ర మౌళి, లక్కం భిక్షపతి, వనం శివానందం, బల్ల శివశంకర్, తోట వేణు, ముదుత నపల్లి సారయ్య లు అన్నారు. రామగిరి మండలం సెంటినరీ కాలనీ లోని సాయిరాం గార్డెన్ లో ఆదివారం ఐజెయు అనుబంధ తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్(టిడబ్ల్యూజెయు) పెద్దపల్లి జిల్లా ప్రథమ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వారు హాజరై టిడబ్ల్యూజెయు పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మల్లావజ్జుల వంశీవిద్యానంద్ ని ఘనంగా శాలువాతో సన్మానించి చిత్రపటం అందజేశారు. ఈ సందర్భంగా సివిల్ సొసైటీ ఫోరం (సీఎస్ఎఫ్) కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ అధ్య క్షుడు మల్లావజ్జుల వంశీవిద్యానంద్ జర్నలిజంలో నైతిక విలువలను అమలు చేస్తూ, మీడియాను ప్రజల సమస్యలపై స్పందించే ప్రాథమిక వేదికగా తీర్చిదిద్దుతున్నారని అన్నారు. ఆయన నాయకత్వంలో పెద్దపల్లి జిల్లా ప్రెస్ క్లబ్ చక్కటి ప్రమాణాలను నిలబెడుతోందన్నారు. ఫోర్త్ ఎస్టేట్కు స్ఫూర్తిదాయకంగా దారి చూపుతున్నారని ప్రశంసించారు.

## నిరుపయోగంగా ట్రైసైకిళ్లు

సూర్య,ముస్తాబాద్



ముస్తాబాద్ మేజర్ గ్రామ పంచా యతీలో చెత్తను తరలించే ట్రైసైకిళ్లు మూలన పడి తుప్పు పడుతున్నాయి. గ్రామంలో ట్రాక్టర్ వెళ్లలేని కాలనీ లో,వార్డులలో చెత్తను సేకరించి తరలించేందుకు వీటిని పంచాయతీ కార్మికులకు అందజేసింది.కానీ వీటిని నిర్లక్ష్యంగా పడేయడంతో పనికి రాకుండా పోతున్నాయి.దీంతో ట్రైసైకిళ్లను వినియోగించకోకుండా పంచాయతీ అధికారులు పాల కేంద్రం, మార్కెట్లోని ఒక మూలన పడేశారు.దీంతో అవి ఎండ కు ఎండి, వానకు తడిసి తుప్పు పడుతున్నాయి.వాటిని చూసి కూడా అధికారులు ఏమీ పట్టన ట్టు వ్యవహరిస్తుండడం పై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.లక్షలు విలువ చేసే ట్రైసైకిళ్ల ఇలా తుప్పుపడుతుంటే పంచాయతీ అధికారులు, పాలకులు పట్టించుకోరా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.ఇప్పటికైనా వాటిని వినియోగంలోకి తీసుకురావాలని వారు కోరుతున్నారు.

## విద్యుత్ షాక్‌తో యువ రైతు మృతి

సూర్య, కోనరావుపేట



కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామంలో దురదృష్టకరంగా విద్యుత్ షాక్కు గురై ఓ యువ రైతు మృతి చెందిన సంఘటన కలకలం రేపింది. గ్రామానికి చెందిన అనుముల మహేందర్ ( 45) ఆదివారం పశువుల మేత కోసం పంట పొలానికి వెళ్లి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు.సాయంత్రం వరకు ఇంటికి రాకపోవడంతో, భార్య మమత ఫోన్ చేసినా స్పందించకపోవడంతో రాత్రికి పొలానికి వెళ్లగా, విద్యుత్ తీగలకు షాక్ తగిలి అక్కడికక్కడే మర ణించినట్లు గుర్తించారు.సమాచారం అందుకున్న కోనరావుపేట ఎస్సై ప్రశాంత్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.మహేందర్కు భార్య మమత, ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## మృతుడి కుటుంబానికి చేయుత

సూర్య,మంథని రూరల్



మంథని మండలం బెస్తపల్లి గ్రామస్తులు, శ్రీ గంగాదేవి నిత్య దీపారాధన కమిటీ సభ్యులు, దుబ్బపల్లి, ముంబై నుండి కమిటీ సభ్యులు కలిసి ఆది వారం బెస్తపల్లి గ్రామానికి చెందిన మేడి శ్రీనివాస్ ద్వాదశ దినంలో పాల్గొని కుటుంబ సభ్యులకు 50 కిలోల బియ్యం,కార్యక్రమానికి సరిపడా త్రాగునీరు అందజేశారు. సందర్భంగా కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.మేడి (దుకాణం) శ్రీనివాస్ గంగపుత్ర మరణం బెస్తపల్లి గ్రామా నికి తీరని లోటని వారు గుర్తుకు చేసుకున్నారు.మృతుడి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

## ఎరువుల దుకాణాల ఆకస్మిక తనిఖీ

సూర్య, వేములవాడ



వేములవాడ పట్టణంలోని ఎరువుల దుకాణ సముదయాలను ఆదివారం మండల వ్యవసాయ అధికారి సాయి కిరణ్, వ్యవసాయ విస్తరణ అధికారి రాజులు ఆకస్మిక తనిఖీ చేశారు. ఇందులో భాగంగా అందరు డీలర్స్ ఎరువుల రికార్డ్స్ సక్రమంగా ఉంచుకోవాలని, ఎరువుల యొక్క కృత్రిమ కొరత లేకుండా చూడాలని సూచించారు. రైతులకు నాణ్యమైన ఎరువులు అందజేయాలని ఆదేశించారు.

## కొండ పోచమ్మకు మొక్కులు చెల్లించుకున్న రెడ్డి సంఘ సభ్యులు..

సూర్య, బోయినిపల్లి



మండలం తడగొండ గ్రామంలో రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఆషాఢ మాసం చివరి ఆదివారం రోజున కొండ పోచమ్మ అమ్మవారికి బోనాలు సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ అమ్మవారి దయతో వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు సమృద్ధిగా ఉండాలని ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. రెడ్డి సంఘం యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలను పునర్ వైభవం తీసుకొచ్చే దిశలో పూర్వ విద్యార్థుల సమావేశం

సూర్య, బోయినపల్లి



మండలం విలాసాగర్ ప్రభుత్వ పాఠశాల ను దత్తత తీసుకొని పాఠశాలను పునర్ వైభవం తీసుకొచ్చే దిశగా పూర్వ విద్యార్థులందరూ ముందుకు వచ్చామని టీఎన్జీవో అధ్యక్షులు మారం జగదీశ్వర్ అన్నారు. విలాసాగర్ లోని ప్రభుత్వ పాఠశాలలో గత 70 ఏళ్ల నుండి చదువుకున్న పూర్వ విద్యార్థులందరూ టి ఎన్జీవో అధ్యక్షులు మారం జగదీశ్వర్ ఆధ్వర్యంలో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మారం జగదీశ్వర్ మాట్లాడుతూ పూర్వ విద్యార్థులందరూ పాఠశాల అభివృద్ధి కోసం ఒక కమిటీ వేసుకున్నా మని అందరం కలిసి పాఠశాలను పునర్ వైభవం తీసుకొచ్చే దిశగా ముం దుకు వెళ్తామన్నారు. చదువుకున్న బడిని అభివృద్ధి చేసేందుకు ముందుకు వచ్చిన పూర్వ విద్యార్థులందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గత 70 సంవత్సరాలుగా చదువుకొని వివిధ హోదాల్లో లో ఉన్న పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘ సర్వసభ్య సమావేశం

**సూర్య కోరుట్ల టౌన్**

పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘ సర్వసభ్య సమావేశం స్థానిక పద్మశాలి కళ్యాణ భవనంలో సంఘ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి గుంటుక ప్రసాద్,బండ్ల రవికుమార్ అధ్యక్షతన నిర్వహించారు.ముందుగా తమను ఎన్నికలలో గెలిపించి సంఘ అభివృద్ధికి,సేవ చేయడానికి అవకాశం కల్పించినందుకు కోరుట్ల పద్మశాలి శాశ్వత సభ్యులకు తమ కార్యవర్గం తరపున కృతజ్ఞతలు తెలిపారు. వారి కార్యవర్గం ఏర్పడిన నుండి వినాయక నవరాత్రి ఉత్సవాలు,దసరా దుర్గా నవరాత్రి ఉత్సవాలు అలాగే పోప వారి ఆధ్వర్యంలో శ్రీ మార్కండేయ పురాణ ప్రవచనాలు 10 రోజులపాటు ఘనంగా నిర్వహించమని,పద్మశాలి యువత ఉచిత వైద్య శిబిరం, స్వామి వివేకానంద జయంతి జాతీయ యువజన దినోత్సవం రోజున క్విజ్ పోటీలు నిర్వహించారు.గణతంత్ర దినోత్సవ వేడుకలు,కామ దహనం,హోలీ పండుగ,మార్కండేయ జయంతి,వసంత పంచమి, శ్రీ శివ మార్కండేయ కోటి నవదుర్గ దేవాలయ వార్షికోత్సవం,అన్నదానం,మహాశివరాత్రి రోజున భక్తి సంగీత విభావరి,ఉగాది పండుగ రోజున పంచాంగ శ్రవణ కార్యక్రమం,సంఘం ఆధ్వర్యంలో కరీంనగర్ మెడికవర్ హాస్పిటల్ వారిచే టుడి ఎకో,ఈసీజీ పరీక్షలు నిర్వహించామని పద్మశాలి



వధూవరుల పరిచయ వేదిక ఏర్పాటు,ఆషాడ మాస బోనాలు,పలు అభివృద్ధి కార్యక్రమాలు సంఘ శాశ్వత సభ్యుల,నాయకుల సహాయ సహకారాలతో చేశామని ఇకముందు కూడా మీ సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉండాలని కోరారు. అనంతరం సంఘ కోశాధికారి అందె రాజ్ కుమార్ సంఘ ఆదాయం-ఖర్చులు వివరించి బ్యాలెన్స్ షీటును హాజరైన పద్మశాలి సంఘ శాశ్వత సభ్యులకు అందించారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘ జిల్లా అధ్యక్షులు రుద్ర శ్రీనివాస్,పోప అధ్యక్షులు అందె శివప్రసాద్, పద్మశాలి యువత అధ్యక్షులు జక్కుల ప్రవీణ్ కుమార్,TRPS కార్యదర్శి జిల్లా ధనుంజయ్, గడ్డం మధు,స్థానిక తాజా మాజీ కౌన్సిలర్లు ఎంభేరి నాగభూషణం,జిందం లక్ష్మీనారాయణ, ఆడెపు మధు,పోప ప్రధాన కార్యదర్శి భోగ శ్రీధర్,గుండేటి రాజశేఖర్,గుంటుక రాజు,సంఘ ఉపాధ్యక్షులు కటుకం వినయ్ కుమార్,సహాయ కార్యదర్శి గోసికొండ కుమారస్వామి,కార్యవర్గ సభ్యులు ఎక్కలదేవి రాంచందర్,నల్ల ప్రశాంత్, పడాల గణేష్,చెన్న శ్రీనివాస్,గాజుల మధు, యువత ఉపాధ్యక్షులు బండి సురేష్,ప్రధాన కార్యదర్శి చింతకింది ప్రేమ్ కుమార్,సహాయ కార్యదర్శి రాడం మహేందర్,కోశాధికారి రుద్ర విఘ్నేష్,కార్యవర్గ సభ్యులు బైరి ఆనంద్,గాజెంగి మనీష్, కటకం శివకుమార్,బాసని రాజు,కస్తూరి కళాధర్,సంఘ పెద్దలు ఎక్కలదేవి గంగాధర్, గాజేంగి లక్ష్మీపతి,రుద్ర సుధాకర్,చెన్న విశ్వనాథం,కటుకం గణేష్,గోనె శంకర్,కటుకం జగదీశ్వర్,ఆడెపు నరేష్,కటుకం దివాకర్,సిరిపురం రాజేశ్వర్,వాసం భూమేశ్వర్,ఎనుగందుల ప్రసాద్,భాస భూమేశ్వర్,ఉషకోల శంకర్, పద్మశాలి సంఘ మాజీ ప్రధాన కార్యదర్శి కైరంకొండ రాజ గంగాధర్,కోశాధికారి అందె రమేష్,యువత మాజీ అధ్యక్షులు ఎక్కలదేవి నవీన్,కస్తూరి జ్ఞానేశ్వర్,గజ్జెల్లి రాజ్ కుమార్,మీడియా మిత్రులు మిట్టపల్లి రమణ,సాంబార్ మహేష్,పిన్నంశెట్టి రాము,మాసం శంకర్,కటకం సురేందర్,చెన్న రవి,కటుకం శంకర్,ఎక్కలదేవి శ్రీధర్, రమణ, గుంటుక ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## యువత ప్రయోజనం కోసమే జాబ్ మేళా

**-ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

**సూర్య, హుజురాబాద్**



నియోజకవర్గంలో చదువుకొని ఉద్యోగాలు లేక ఎదురుచూస్తున్న యువత ప్రయోజనం కోసమే జాబ్ మేళా ఏర్పాటు చేసినట్లు హుజురాబాద్ శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ... నియోజకవర్గంలోని కమలాపూర్, హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట మండలాలకు చెందిన యువతి, యువకులకు ప్రయోజనం కలిగించే ఉద్దేశంతో ఈ నెల 21వ తేది సోమవారం హుజురాబాద్ పట్టణంలోని సిటీ సెంట్రల్ ఫంక్షన్ హాల్ లో 70 ప్రముఖ సాఫ్ట్ వేర్ కంపెనీల ప్రతినిధులను పిలిపించి ఇంటర్వ్యూల అనంతరం సుమారు 3000 మందికి ఉద్యోగ అవకాశాలు వస్తాయని అన్నారు. పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ, పీజీ చదువుకున్న యువతి, యువకులు ఆన్ లైన్ ద్వారా తమ పేర్లను నమోదు చేసుకోవాలని అన్నారు. సోమవారం 10 గంటల నుండి సాయంత్రం వరకు జాబ్ మేళా నిర్వహిస్తామని, సకాలంలో నిరుద్యోగ యువతి, యువకులు హాజరై తమ ప్రతిభను నిరూపించి ఉద్యోగ అవకాశాలు పొందాలని ఆయన కోరారు. నియోజకవర్గంలో ఎక్కువ మంది యువతి, యువకులకు అవకాశం కల్పించే సదుద్దేశంతో ఈ ప్రయత్నం చేస్తున్నానని ఆయన తెలిపారు.

## పోచమ్మ గుడికి బోర్ వెల్ మంజూరు

**సూర్య గంగాధర**



కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ నిధుల సహకారంతో గంగాధర మండలం గర్షకుర్తి గ్రామంలో పోచమ్మ టెంపుల్ వద్ద భక్తుల సౌకర్యం కోసం బోర్ వెయించినట్లు బీజేపీ మండల అధ్యక్షుడు పంజాల పర్శరాములు తెలిపారు. కార్యక్రమంలో కరీంనగర్ సౌత్ జోన్ ఉపాధ్యక్షుడు కొడిత్యాల సురేశ్, శక్తి కేంద్రం ఇంచార్జి ఆంజనేయులు,దాసరి,బూత్ అధ్యక్షులు కొలిపక తిరుపతి,రేణికుంటా శ్రీనివాస్,రపాల సుభాష్,మిట్టపెల్లి వెంకటేష్,నాయకులు రేనికుంట పర్శరం, చిందమ్ ఆంజనేయులు, దాసరి రాజు, మరియు పోచమ్మ గుడి అధ్యక్షుడు దాది మోహన్, చింధం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ముద్దసాని చేసిన సేవలు మరువలేనివి

**సూర్య, హుజురాబాద్**



రాజకీయాలకు కొత్త ఒరవడి నేర్పి, ప్రజా జీవితంలో డైనమిక్ గా, ఉమ్మడి కరీంనగర్ జిల్లా టైగర్ గా పేరొందిన మాజీ మంత్రి, స్వర్గీయ ముద్దసాని దామోదర్ రెడ్డి అభివృద్ధికి చేసిన సేవలు మరువలేనివని రైతు, ప్రజా సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు అన్నారు. ముద్దసాని 69వ జయంతి సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పల చూసుకుంటూ, అర్ధరాత్రి వరకు రైతులతో, సామాన్య ప్రజలతో మమేకమై వారి సమస్యలు పరిష్కారానికి అవిశ్రాంతంగా కృషి చేసిన అరుదైన వ్యక్తి దామోదర్ రెడ్డి అన్నారు. కమలాపూర్ నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ తరపున శాసన సభ్యుడిగా నాలుగు సార్లు వరుసగా గెలుపొంది దామోదర్ రెడ్డి చరిత్ర సృష్టించారని అన్నారు. మంత్రిగా జిల్లా అభివృద్ధి, టిడిపి జిల్లా అధ్యక్షుడిగా పార్టీ అభివృద్ధి చేసి నాయకులకు ముద్దసాని స్ఫూర్తిగా నిలిచాడని అన్నారు. సామాన్య ప్రజలకు, రైతులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కరించిన గొప్ప వ్యక్తి అని, ఈనాటి నాయకులు ముద్దసాని ని స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు.

## పెళ్లి అవడం లేదని మనస్తపం చెంది వ్యక్తి ఆత్మహత్య

**సూర్య కొడిమ్యాల**



పూడూర్ గ్రామం చిలివేరు అశోక్ అనే యువకునికి కొంత కాలంగా పెళ్లి సంబంధాలు చూడగా, సంబంధలు కుదరడం లేదని మనస్తాపం చెందిన ఈనెల 11 న గడ్డి మందు తాగగా స్థానికులు గమనించి చికిత్స నిమిత్తం అశోకును కరీంనగర్ ఓ ప్రైవేటు ఆసుపత్రిలో తరలించారు చికిత్స పొందుతు ఆదివారం ఉదయం 11 గంటలకు మృతి చెందినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు మృతుడి తండ్రి అయిన చిలువేరు నరసింహారెడ్డి s/o మల్లారెడ్డి పూడూర్ ఫిర్యాదు మేరకు ఎస్సై సందీప్ కొడిమ్యాల కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు

## క్రేన్ ఢీ కొని వ్యక్తి మృతి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రో.జయశంకర్ విగ్రహం కూడలి సమీపం కరీంనగర్ వెళ్లే ప్రధాన రహదారిల క్రేన్ ఢీ కొని సైకిల్ నడుపుతూ వెళ్తున్న వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు.క్రేన్ డ్రైవర్ అజాగ్రత్త వల్ల ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చని స్థానికులు భావిస్తున్నారు. క్రేన్ డ్రైవర్ ను పట్టుకుని పోలీసులకు అప్పగించారు.

## పల్లె పల్లెకు కాంగ్రెస్ జెండా పండగ

**సూర్య మల్యాల**



మండలంలోని రాంపూర్ ఓబులాపూర్ గ్రామాల లో ఆదివారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పల్లె పల్లెకు కాంగ్రెస్ జెండా పండగ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించారు ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరిస్తూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కొరకు కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగ ఆనంద్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్ సీనియర్ నాయకులు వెల్మ లక్ష్మారెడ్డి దారం ఆది రెడ్డి మండల యూత్ అధ్యక్షులు శనిగారం తిరుపతి తక్కలపల్లి సింగల్ విండో చైర్మన్ చంద్రశేఖర్ కాంగ్రెస్ నాయకులు నల్ల తిరుపతిరెడ్డి వీరబత్తిని ప్రతాప్ రాజిరెడ్డి బండి రవి నరసింహారెడ్డి మల్లేశం గౌడ్ కిషన్ రెడ్డి స్వామి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఖురాన్ బోధించిన ఉన్నత విలువలు పాటించాలి

**- సిరిసిల్ల మజీద్ కమిటీ అధ్యక్షులు మౌలానా సయ్యద్ సమీ**

**సూర్య రాజన్న సిరిసిల్ల**




పవిత్ర ఖురాన్ బోధించిన ఉన్నత విలువలను చిన్నారు లంతా పాటించాలని సిరిసిల్ల మజీద్ కమిటీ అధ్యక్షులు మౌలానా సయ్యద్ సమీ పిలుపునిచ్చారు. ఆదివారం సిరిసిల్ల పట్టణంలోని ముస్లిం షాదీఖానాలో మజీద్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిం చిన ఇస్లామిక్ కరికులం అనే పుస్తక పరీక్షల ఫలితాలు ప్రకటించారు. ఈ పరీక్షల్లో ఉత్తీర్ణైన, విద్యార్థులకు మజీద్ కమిటీ ఆధ్వర్యంలో సర్టిఫికెట్స్, బహుమతులు అందజేశారు. ఇస్లాం యొక్క పూర్తి పద్ధతిని పఠించిన పిల్లల కు కమిటీ తరపున వెయ్యి రూపాయలను బహుమతిగా అందించారు. ఈ సందర్భంగా మజీద్ కమిటీ అధ్యక్షుడు మౌలానా సయ్యద్ సమీ మాట్లాడు తూ, పిల్లలు ఇస్లాం బోధనలను, పద్ధతులు, ఆచారాలు, ఖురాన్ యొక్క విజ్ఞాన నేర్చుకోవాలని, ఉన్నత శిఖరాలకు ఎదగాలని అన్నారు. ఈ కార్యక్ర మంలో మాజీ అధ్యక్షులు మహమ్మద్ సలీం, షేక్ యూసుఫ్, సయ్యద్ సాదిక్, సయ్యద్ సమద్, సయ్యద్ జాంగిర్, సయ్యద్ అక్రమ్, సయ్యద్, సోహెల్ ,మునీర్ ,ఇంతియా, అంజద్, మజీద్ కమిటీ సభ్యులుపాల్గొన్నారు.

## ఆత్మహత్యకు యత్నించిన యువకుడు

**-ప్రాణాలు కాపాడిన పోలీసులు**

**సూర్య, వీణవంక**



ఓ యువకుడు ఆత్మహత్యా యత్నం కు ప్రయత్నించగా పోలీసులు కాపాడిన సంఘటన వీణవంక మండల కేంద్రం లో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం....
వీణవంక మండలం చల్లూరు గ్రామానికి చెందిన కన్నూరు అన్వేష్ ను ఆదివారం తన తండ్రి ఏమి పని చేయడం లేదని మందలించడంతో మనస్థాపానికి గురై గ్రామం నుండి కరీంనగర్ కు వెళ్ళి నేను ఆత్మహత్య చేసుకుంటానని అతను సమాచారం ఇవ్వడంతో అతడు ఆ వెంటనే తల్లిదండ్రులకు తెలుపడంతో వారు వెంట నే ఫోన్ ద్వారా పోలీసులకి సమాచారం ఇవ్వడంతో, వెంటనే వీణవంక బ్లూ కోట్ టీం వినీత్ రంగంలోకి దిగి ఫోన్ ను ట్రేస్ ఉన్న స్థలాన్ని గుర్తించి, అతన్ని పోలీస్ స్టేషన్ కు తరలించి, అతనితో తల్లిదండ్రులకు ఎస్ఐ ఆవుల తిరుపతి కౌన్సిలింగ్ ఇచ్చారు. కుమారున్ని రక్షించిన పోలీసులకు అన్వేష్ తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

# చందుర్తి బిజెపిలో వర్గ విభేదాలు!

## - మండలబీజేవైఎం అధ్యక్షులుగా ఇద్దరు చలామణి
## - మండల బిజెపి అధ్యక్షులు ఎవరన్నది ప్రశ్నార్థకం అయోమయంలో బిజెపి కార్యకర్తలు

**సూర్య చందుర్తి.**

చందుర్తి మండలం లోని బిజెపి నాయకులలో వర్గ విభేదాలు అసమ్మతి కొనసాగుతున్నాయి. ఢిల్లీ నుండి గల్లీ దాకా అన్నట్టు రాష్ట్రం నుండి గ్రామం వరకు ఉన్న బిజెపి పార్టీలో విభేదాలు అసమ్మతులు కనబడుతూనే ఉన్నాయని మండల ఇతర పార్టీల నాయకులు చర్చించుకుంటున్నారు. మండల బిజెపిలో బిజెవైఎం అధ్యక్షులుగా మండలానికి చెందిన ఇద్దరు యువ నాయకులు నేనంటే నేను అన్నట్టు వ్యవహరిస్తున్నారని కొంతమంది బిజెపి కార్యకర్తలు చర్చించుకుంటున్నారు. గతంలో ఉన్న బీజేవైఎం మండల అధ్యక్షులు అంబాల శ్రీకాంత్ డీజే వై ఎం అధ్యక్షులుగా గత కొంతకాలంగా నేనే వ్యవహరిస్తున్నానని అప్పటి జిల్లా కార్యవర్గము మండల బీజేవైఎం అధ్యక్షులుగా నన్ను నియామకం చేశారని కొత్త కమిటీలు ఏమీ చేయలేదని తన ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు జిల్లా నాయకుల సహకారంతో చేస్తున్నానని పలువురు నాయకులకు విన్నవించుకున్నట్లు సమాచారం ఇదిలా ఉండగా చందుర్తి మండల కేంద్రానికి చెందిన మోత్కుపల్లి రాజశేఖర్ బీజేవై మండల అధ్యక్షుడిగా చలామణి అవుతూ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటున్నారు. ఇదిలా ఉంటే బీజేవైఎం మండల అధ్యక్షులు ఎవరన్నది బిజెపి కార్యకర్తలకు ప్రశ్నార్థకంగా మారింది. మండల బిజెపి లో వర్గ విభేదాలు కొనసాగుతున్నాయని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. మండల కమిటీలలో సీనియర్ కార్యకర్తలను నాయకులను పక్కన పెట్టి పార్టీలో ఇప్పుడు చేరిన వారికి పార్టీ పదవులు కట్టబెడుతున్నారని పలువురు బిజెపి నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక వర్గంలో పాత మండల కార్యవర్గ నాయకులు ఉంటే మరొక వర్గం లో సీనియర్ నాయకులతో పాటు నూతన కార్యవర్గ నాయకులు విభేదాలతో పార్టీలో చెలమని అవుతున్నారని కొంతమంది నాయకులు ఆరోపిస్తున్నారు. అంతర్గతంగా విభేదాలు ఉన్నప్పటికీ బహిర్గతంగా ఒకటిగా మెదులుతున్నారని అంతర్గతంగా నాయకులలో అసమర్థులు ఉన్నాయని బిజెపి కార్యకర్తలు చర్చించుకున్నట్లు సమాచారం ఏది ఏమైనాప్పటికీ విభేదాలపై అధిష్టానము ఏమి నిర్ణయం తీసుకొంటుందో వేచి చూడాల్సిందే

# సమస్యలు పరిష్కరించకుంటే బస్సు భవన్ ముట్టడి

## -ఆర్టీసి రిటైర్డ్ కార్మికుల సంఘం

**సూర్య, హుజురాబాద్**

ఎంతో కాలంగా అపరిష్కృతంగా ఉన్న రిటైర్డ్ ఆర్టీసి కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే కార్మికులంతా హైదరాబాద్ బస్సు భవన్ ను ముట్టడిస్తామని తెలంగాణ రిటైర్డ్ ఆర్టీసి కార్మికుల సంఘం డిమాండ్ చేసింది. ఆదివారం హుజురాబాద్ డివిజన్ ఆర్టీసి విశ్రాంతి ఉద్యోగుల మహాసభ హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ఆవరణలో జరిగింది. ఈ సందర్భంగా రిటైర్డ్ కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బత్తిని రాజయ్య మాట్లాడుతూ... రిటైర్ మెంట్ కార్మికుల బెనిఫిట్స్, 2017 ఏరియర్స్, అయ్యర్ పెన్షన్ డబ్బులు కట్టిన వారికి అందరికి పెన్షన్ డబ్బులు అందేలా చూడాలని అన్నారు. ఏరియర్స్ విషయంలో ఆర్టీసి పిఎఫ్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లామని, అయినప్పటికి పరిష్కారం కావడం లేదని అన్నారు. ఇతర ఉద్యోగుల కన్నా తక్కువ వేతనాలు అధిక శ్రమ ఆర్టీసి కార్మికులు చేస్తారని, రిటైర్ మెంట్ తర్వాత నామమాత్రపు పెన్షన్ ఉంటుందని, అలాంటి చిరు రిటైర్ మెంట్ ఉద్యోగులకు రావలసిన బకాయిలన్ని వెంటనే చెల్లించాలని, లేకుంటే పిఎఫ్ ఆఫీస్ ను, ఎండి ఆఫీస్, బస్సు భవన్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని అన్నారు. ఆర్టీసిలో ఇంతకాలం విధులు నిర్వహించి రిటైర్ అయిన కార్మికులు రిటైర్ మెంట్ బెనిఫిట్స్ అందక కష్టాల్లో ఉన్నప్పుడు అందించాల్సిన అధికారులు స్పందించకపోవడం దారుణం అని అన్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల సమస్యల వలయంలో



ఉన్న రిటైర్డ్ ఆర్టీసి కార్మికుల సమస్యలు తీర్చడానికి సంఘం చొరవ చూపుతోందని, సంఘానికి మీరు అండ.... మీకు సంఘం అండ అని ఆయన అన్నారు. ఈ మహాసభలో ఆర్టీసి రిటైర్డ్ ఉద్యోగుల సంఘం డివిజన్ అధ్యక్షుడు ఆర్. చారి, జిల్లా అధ్యక్షుడు చంద్రయ్య, వేల్పుల రత్నం, రాష్ట్ర కార్యదర్శి పంజాల వెంకటయ్య, రాష్ట్ర నాయకులు నాగరాజు, కే. నారాయణ, వేల్పుల ప్రభాకర్, మార్త రవీందర్, నర్సయ్య, లక్ష్మణ రావు, రెడ్డి సంపత్ కుమార్, రంగు పందరి తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు బిటిఆర్ పరమార్శ.బియ్యం అందజేత

**సూర్య.ఇల్లంతకుంట**



ఇటీవల పలు గ్రామాల్లో అనారోగ్యం బారిన,ఆకస్మికంగా మృతి చెందిన దాచారం, గాలిపల్లి గ్రామాల్లోని మృత కుటుంబాలను బి టి ఆర్ ఫౌండేషన్ వ్యవస్తాపక అధ్యక్షులు బెంద్రం తిరుపతి రెడ్డి ఆదివారం పరామర్శించి, 50 కిలోల బియ్యాన్ని అందజేశారు.దాచారం లో జక్కుల.బలరాం గుండెనొప్పితో, గాలిపల్లి లో దండి.శ్రీనివాస్ బలవన్మరణం చెందాడు. దున్నిపోతుల. తారవ్వ ఆకస్మికంగా మరణించింది.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పేదలకు ఏ కష్టం వచ్చినా ఆపదొచ్చిన మీకు అండగా ఉంటూ సహాయం అందిస్తానని తెలిపారు. ఫౌండేషన్ సేవా ప్రాతినిధులు కంచే.మహేందర్, ఎల్లెంకి శ్రీనివాస్, దండవేణి రజనికాంత్, జాప.శ్రీనివస్ రెడ్డి, మాడే రాజాంఢ్డి, మరవేణి శ్రీశైలం, గజ్జల.రాయమల్లు, దాసరి నర్సయ్య, కేశవేని. భూమేష్, సుదగొని శ్రీకాంత్, సింగిరెడ్డి మధుకర్ రెడ్డి, కుర్ర.సురేష్, పిండి శ్రీనివాస్ రెడ్డి, మల్లేశం. కొమురయ్య, మహేష్, రాములు, శ్రీను, అంజలి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సత్యం చొరవతో మొదలైన గంజి వాగు పనులు

### -హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

**సూర్య బోయినపల్లి..**



స్తంభంపల్లి వద్ద ఉన్న గంజి వాగు నిర్మాణం మధ్యలోనే ఆగిపోవడంతో గత వర్షాకాలంలో భారీ వర్షాలు పడడంతో రాకపోకలకు ఇబ్బందులు ఎదురయ్యాయి. అసంపూర్తిగా మిగిలిపోయిన గంజి వాగు ను చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా లు సంబంధిత అధికారులతో ఈ నెల 9న పరిశీలించి అధికారులకు కాంట్రాక్టర్ కు త్వరతగిన నిర్మాణ పనులు మొదలుపెట్టి రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశించగా, ఆదివారం కాంట్రాక్టర్ పనులను మొదలు పెట్టారు. ఈ సందర్భంగా ప్రయాణికులు మాట్లాడుతూ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రత్యేక చొరవ తీసుకొని గంజి వాగు నిర్మాణ పనులను మొదలు పెట్టించిన ందుకు ధన్యవాదాలు తెలిపారు. త్వరగా త్వరతగతిన బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే ప్రయానికులకు ఎంతో మేలు జరుగుతోందని అన్నారు. ఎంపిటిసి ఉపేందర్ మాట్లాడుతూ బ్రిడ్జి నిర్మాణం మధ్యలోనే ఆగిపోవడంతో స్తంభంపల్లి గ్రామతో పాటు చుట్టూ గ్రామాలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఎమ్మెల్యే చొరవతో మళ్ళీ పనులు మొదలు అవడం తో ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు .అలాగే కాంట్రాక్టర్ పనులు త్వరగా పూర్తి చేయాలని కోరారు.

## మృతురాలి కుటుంబానికి అందజేత

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన లక్కెపురపు కౌసల్య ఇటీవల మరణించారు. విషయాన్ని తెలుసుకున్న అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారు ఆదివారం పెద్దకర్మ సందర్భంగా వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢమైన సానుభూతిని తెలిపారు. అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారు 25 కిలోల బియ్యం, మానేరు పొదుపు సంఘం మల్లారెడ్డిపల్లి వారు 25 కిలోలు బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అమ్మ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి ముద్దసాని శ్రీనివాస్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు మా వంతుగా సహాయ, సహకారాలు అందిస్తున్నామని, ఇలాంటి కార్యక్రమాలకు దాతలు సహకరించి నిరుపేద కుటుంబాలను ఆదుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక అధ్యక్షులు, కవి, గాయకులు, టిపిసిసి కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక సేన కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజ్, ఉపాధ్యక్షులు గోనెల పెద్దన్న ముదిరాజ్, సభ్యులు గంధం సుమన్, గంధం ప్రశాంత్, బండారి సందీప్, ముమ్మాడి సాంబమూర్తి, శనిగరపు వెంకటేష్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి సంఘం అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన రఘు నాథ్ రెడ్డి

**సూర్య కరీంనగర్**



చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామ రెడ్డి సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.సంఘం అధ్యక్షునిగా గాదె రఘునాథ్ రెడ్డి,ప్రధాన కార్యదర్శిగా గునుకుల రాజిరెడ్డి,ఉపాధ్యక్షుడిగా గాదె రఘునాథ్ రెడ్డి,సభ్యులుగా కాంతాల శ్రీనివాస్ రెడ్డి,కంది శ్రీనివాస్ రెడ్డి,రాజశేఖర్ రెడ్డి,గునుకుల శ్రీనివాస్ రెడ్డి,గణపతి రెడ్డి,బజారు రాజిరెడ్డి,ఉప్పల శ్రీనివాస్ రెడ్డి, వెన్నం తిరుపతి రెడ్డి,కరివేద రాజిరెడ్డి లను కార్యవర్గ సభ్యుల గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా అధ్యక్షులుగా ఎన్నికైన రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ సంఘం బలోపేతానికి,సభ్యుల సంక్షేమానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఎన్నికల అధికారిగా గునుకులపల్లి తాజా మాజీ సర్పంచ్ గునుకుల అమూల్య మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు కరివేద జగ్గారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ కరివేద మహేందర్ రెడ్డి, కొమ్మెర భూపతిరెడ్డి రెడ్డి సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళుతున్న అధికారికి ఆత్మీయ సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా పర్సనల్ విభాగం డిప్యూటీ పర్సనల్ మేనేజర్ గా విధులు నిర్వహిస్తూ, జైపూర్ ఎస్.టి.పి.పి. విజిలెన్స్ విభాగానికి బదిలీపై వెళ్తున్న గుర్రం శ్రీహరి ని ఎస్ అండ్ పిసి కార్యాలయంలో ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షబిరుద్దిన్ ఘనంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏరియాలో విధేయతతో, అంకితభావంతో వారు అందించిన సేవలు ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఇన్స్పెక్టర్ పోగుల స్వామి, క్లర్క్ వేముల ధర్మరాజు, నల్లవెల్లి మహేందర్, జమేదార్ తోట రాజేశం, నూనె కొమురయ్య, కారుపాకల సుధాకర్, పొన్నం సదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజుల జీవనోపాధికి స్థలం కేటాయించాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం

సూర్య చందుర్తి.

ముదిరాజ్ కులస్తులు కులవృత్తి అయిన పండ్ల సేకరణ అడవి ప్రాంతంలోచేసి వాటిని విక్రయించిజీవనోపాధి సాగిస్తుండే వారమని ప్రస్తుత కాలంలో అటవీ ప్రాంతంలో అలాంటి పండ్ల చెట్లు లేక కులవృత్తి మర్చిపోవలసి వస్తుందని జీవనోపాధి లేక కొంతమంది రోడ్డున పడాల్సిన పరిస్థితి ఏర్పడిందని దీనిదృష్ట్యా చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక అటవీ ప్రాంతంలో ముదిరాజు కులస్తులకు పండ్ల తోటలను పెంచుకొని జీవనం సాగించుటకు 20 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించాలని చందుర్తి మండల కేంద్ర ముదిరాజులు స్థానిక ఎన్నారై మోతే రాములు ఆధ్వర్యంలో వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ఆది శ్రీనివాసుకు వినతి పత్రాన్ని



అందజేశారు. ఈ సందర్భంగా ఎన్నారై మోతే రాములు మాట్లాడుతూ తన చిన్నతనంలో ఎన్నో రకాల పండ్లు అటవీ ప్రాంతంలో దొరికేవని వాటిని సేకరించి తమ కులాస్తులు వివిధ గ్రామాలలో వీధుల గుండా తిరుగుతూ విక్రయించి వచ్చిన డబ్బుతో జీవనం సాగించేవారు అని ప్రస్తుత కాలంలో అటవీ ప్రాంతంలో అలాంటి చెట్లు లేక అటవీ జంతువులు కూడా నానా ఇబ్బందులు పడుతూ ప్రజల మధ్యకు వస్తున్నాయని దీనిని గమనించి అట్టి స్థలమును ప్రభుత్వ పరంగా ముదిరాజు కులస్తుల కు కేటాయించుటకు కృషి చేయాలని ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తో విన్నవించారు. వర్షాకాలంలో సీతాఫలాలు శీతాకాలంలో ఉసిరికా యలు, ఎండాకాలంలో తునికి పండ్లు, మొర్రిపండ్లు, గర్గాయలు, సేకరణ చేసి విక్రయించి జీవనోపాధి సాగించే వారి మని ఈ సందర్భంగా ఆయన అన్నారు. దీనికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చందుర్తి ముదిరాజు సంఘ నాయకులు, సభ్యులు, కులస్తులు తదితరులు పాల్గొన్నారు,

# జమ్మికుంట పట్టణ మున్నూరు కాపు సంఘం నియామకం

సూర్య కరీంనగర్

జమ్మికుంట పట్టణ మున్నూరు కాపు సంక్షేమ సంఘం నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా మున్సిపల్ పరిధిలోని మోతుకులగూడెం గ్రామానికి చెందిన ఏ బూసి శ్రీనివాస్, రామన్న పల్లి గ్రామానికి చెందిన ఎడ్ల రాజేందర్‌ను ఆదివారం జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల్లా హరిశంకర్,జిల్లా అధ్యక్షుడు బొమ్మ రాధా కృష్ణ, ప్రధాన కార్యదర్శి నలువాల రవీందర్, జమ్మికుంట నియోజకవర్గ ఇన్‌చార్జ్ పొనగంటి మల్లయ్య, జమ్మికుంట సింగిల్ విండో అధ్యక్షులు పొన్నగంటి సంపత్ ముఖ్య అతిథులుగా హాజరై నూతన కార్యవర్గాన్ని అభినందించారు. అనంతరం సంఘ సభ్యులు ఏ బూసి శ్రీనివాస్, ఎడ్ల రాజేందర్‌ల ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు ఏ బూసి





శ్రీనివాస్ మాట్లాడుతూ.. మున్నూరు కాపుల ఐక్యతకు పాటుపడతానని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో మున్నూరు కాపులు ఎక్కువగా ఉన్నారన్నారు. సంఖ్యాపరంగా అన్ని రాజకీయ పార్టీలు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. విద్య ,ఉద్యోగ, ఆర్థిక, సామాజికంగా, రాజకీయంగా మున్నూరు కాపులు వెనుకబడి పోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మున్నూరు కాపు సోదరులు ఐక్యంగా ఉండి తమ హక్కులను సాధించుకోవాల్సిన అవసరము, ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీలతో సంబంధం లేకుండా మున్నూరు కాపు కుల బాంధవులను గెలిపించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రధాన కార్యదర్శి ఎడ్ల రాజేందర్ మాట్లాడుతూ.. జమ్మికుంటలో మున్నూరు కాపు కుల బాంధవులకు ఉన్నటువంటి సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. సంఘాన్ని బలోపేతం చేయడం మా ధ్యేయం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు జర్నలిస్టు పురం జిల్లా అధ్యక్షులు వేల్పుల శ్రీనివాస్ పటేల్ ప్రధాన కార్యదర్శి సూదుల వెంకటరమణ పటేల్, సహాయ కార్యదర్శి సుగుణాకర్ పటేల్, ఈసీ సభ్యులు గోలి రవి పటేల్, మధు పటేల్ , మున్నూరు కాపు సంఘ నాయకులు పాల్గొన్నారు.

# బిజెపి జెండా ఆవిష్కరణ పండుగ

సూర్య సిరిసిల్ల టౌన్

భారతీయ జనతా పార్టీ జెండా ఆవిష్కరణను సిరిసిల్ల పట్టణం 35 వ వార్డులో సూరం వినయ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్,బిజెపి నాయకులు ఆడెపు రవీందర్,జిల్లా కౌన్సిల్ మెంబర్ నాగుల శ్రీనివాస్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిజెపి జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం బిజెపి పార్టీలోకి వార్డులోని యువతను,మహిళలను పెద్ద ఎత్తున ఆహ్వానిస్తూ సత్కరించారు. దుమాల శ్రీకాంత్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ సిరిసిల్ల పట్టణంలో ప్రజల మన్ననలు సంపాదిస్తూ, ప్రతి వీధిలోకి ప్రవేశిస్తుందని అందులో భాగంగానే 35వ వార్డులో జెండా ఆవిష్కరణను నిర్వహించా మని అన్నారు. యువత,మహిళలు వృద్ధులు బీజేపీ పట్ల నమ్మకాన్ని వెల్లడించారని ఇది కేవలం ఒక కార్యక్రమం కాదని ప్రజల హృదయాల్లో మార్పు కొలిచే మొదటి అడుగన్నారు. గత పదేళ్లుగా బిఆర్ఎస్ పాలన పేరుతో జరిగిన అన్యాయాలు,అక్రమాలు,ప్రజల జీవితాల్లో నిరాశను నింపాయని భవిష్యత్తులో బీజేపీకి అవకాశంగా మారాయని తెలిపారు. కేటీఆర్ 2023లో ఎన్నికల సందర్భంగా అంబేద్కర్ చౌరస్తాలో వారానికి రెండు రోజులు సిరిసిల్లలోనే ఉంటానని హామీ ఇచ్చి గెలిచిన పిదప మరిచారని 18 నెలలు గడిచినా ప్రజలకు అందుబాటులో లేదని ఎద్దేవా చేశారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు తమ ఓటుతో బీఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీలకు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ప్రజల మనస్సులో బిజెపిపై నమ్మకంతో ప్రతి వార్డులో విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ పాలన అంటే పారదర్శకతని, బీసీలకు న్యాయం జరగాలంటే అది బిజెపితోనే సాధ్యమని, ప్రతి బిజెపి కార్యకర్త ప్రజలకు,పార్టీ కోసం నిజాయితీతో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మ్యాన రామ్ ప్రసాద్,పట్టణ,జిల్లా,రాష్ట్ర బీజేపీ నాయకులు,వార్డు ప్రజలు కార్యకర్తలు పాల్గొన్నారు.



# లయన్స్ క్లబ్ విజన్ కేర్ అధ్యక్షులుగా బుద్దార్తి సతీష్ కుమార్ ఎన్నిక

సూర్య మంథని



లయన్స్ క్లబ్ విజన్ కేర్ అధ్యక్షులుగా లయన్ బుద్ధార్తి సతీష్ కుమార్ ఎన్నికయ్యారు. లయన్స్ క్లబ్ విజన్ కేర్ 2025-26 సంవత్సరానికి గాను నూతన కార్యవర్గంను లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 320జీ మొదటి గవర్నర్ లయన్ మోర భద్రేశం ఆధ్వర్యంలో లయన్స్ భవన్ మంచిర్యాల లో ప్రమాణస్వీకారం చేయించారు. లయన్స్ క్లబ్ విజన్ కేర్ అధ్యక్షులుగా లయన్ బుద్దార్తి సతీష్ కుమార్, కార్యదర్శిగా లయన్ అబ్దుల్ వాసే,కోశాధికారిగా లయన్ షేక్ అలీం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ విజన్ కేర్ అధ్యక్షులు లయన్ బుద్దార్తి సతీష్ కుమార్ మాట్లాడుతూ సమాజ సేవా కార్యక్రమంలో ముందుండి మంథని పరిసర గ్రామాలకు సేవా కార్యక్రమాలు అందిస్తామని తెలిపారు. మన దగ్గర ఉన్న పేదవారికి ఉచిత రవాణా భోజన వసతులు కల్పిస్తూ, ఉచిత కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించి అన్ని విధాలుగా సహకారం అందిస్తామని తెలిపారు. తమ ఎన్నికకు సహకరించిన వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ పూదరి దత్తాగౌడ్ కు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మొదటి గవర్నర్ లయన్ మోర భద్రేశం మాట్లాడుతూ సేవ చేయాలనే వారికి లయన్స్ క్లబ్ మంచి వేధికగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో లయన్ ఇనుగుర్తి రమేష్,లయన్ కట్కూరి సత్యనారాయణ, జోన్ చైర్మన్ లయన్ బొమ్మ బాపు రెడ్డి,రీజియన్ ఛైర్మన్ లయన్ దేవులపల్లి రాజయ్య,పూర్వ అధ్యక్షులు లయన్ సయ్యద్ ఇలియజ్ పాల్గొన్నారు.

# రేషన్ కార్డుల జారి నిరంతర ప్రక్రియ

సూర్య, ముస్తాబాద్



నూతన రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని,గడచిన పది సంవత్సరాల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్లా బాల్రెడ్డి అన్నారు. ముస్తాబాద్ మండలం ఏఎమ్ఆర్ గార్డెన్ లో రెవెన్యూ శాఖ



ఆధ్వర్యంలో లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. పేద ప్రజలకు రేషన్ కార్డు ఒక గుర్తింపు కార్డుగా మారిందన్నారు. మండలంలో 287 నూతన రేషన్ కార్డులు,2400 కుటుంబ సభ్యుల నమోదు కార్డులు జారీ చేశామన్నారు. గతంలో 10 సంవత్సరాల్లో గత ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సురేష్,మార్కెట్ కమిటీ చైర్మన్ తలారాణి,ఆర్డీవో వెంకటేశ్వరరావు, కనమేని చక్రధర్ రెడ్డి, డీఎం సివిల్ సప్లై రజిత, ఏసిఎస్ శ్రీలత,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్లా బాల్రెడ్డి,ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,లబ్ధిదారులు,కాంగ్రెస్ కుటుంబ సభ్యులు,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.